శ. కళాపరిపూర్ణ చంద్రకరధవళిత రాత్రులందుఁ గుముదకుంద పారిజాతాది నానావిధ సుగంధములను వెదజల్లుచు గంధవాహుఁడు మలయమారుతములను వీచుచుండ శ్రీకృష్ణ ముఖనిసృత గీతసారములను గోపాంగనలాలించి మోహపారవశ్యమున గృష్ణుని దరిఁజేరిరి. విష్ణుమాయా విమోహితులయి, పతులు భార్యలపైఁ గినుకఁ బూనకుండిరి.

రుద్రవర దర్పితుఁడగు శంఖచూడక నామరాక్షసుఁడును, వృషభరూప ధరుఁడయి వచ్చిన యరిష్టనామక దనుజుఁడును, హయరూపధారియయి వచ్చిన కేశినామక దైత్యుఁడునుఁ మయునకుమారుఁడగు వ్యోమాసురుఁడును కృష్ణునిచే హతులయిరి.

నారదప్రవచనములనాలించి కంసుఁడు కోపరభసోచ్ఛ్వలిత హృదయుఁడయి దేవకీ వసుదేవులను మరలఁ గారాగృహమున బంధించి బలరామకృష్ణులను దోడ్కొనిరమ్మని ప్రధానమంత్రియగు నక్రూరునిఁ బుత్తెంచెను. ఈతఁడు కిశోరాఖ్యాసుర గాయకుఁడు. బ్రహ్మ యొక్క అంశతోజనించి సుజ్ఞానియయియుండె. ఏతన్నిమిత్తమున శ్రీకృష్ణదర్శన లాభమబ్బెనని సంతసించుచు నక్రూరుఁడు రథారూఢుండయి గోకులమునకేగి రథముడిగ్గి శ్రీకృష్ణపదాంకిత భూప్రదేశములకు నమస్కరించి తద్ధూళి ధూసరితగాత్రుఁడయి వాసుదేవుని పాదములపైఁబడి భక్తితో నమస్కరించెను. చక్రాంకితహస్తములతో నక్రూరుని లేవనెత్తి కౌగలించుకొని వాసుదేవుఁడు వివిధోపచారములఁ గావించెను.

ప్రాతఃకాలమున నక్రూర బలరామకృష్ణులు రథారూఢులయి మథురకేగిరి. మార్గమధ్యమున వాసుదేవుని యాజ్ఞచొప్పున నక్రూరుఁడు స్నానార్థము యమునా జలములందుడిగెను; శేషపర్యంకమున శ్రీభూనీళాసమేతుండయి శ్రీకృష్ణుఁడు కనులకగపడెను. అక్రూరునకు సాంకర్షణ మంత్రసిద్ధికలదు. నిత్యమాతనికి శేషదేవుఁడు దర్శనమొసగుచుండెను. విలాసార్థము శ్రీకృష్ణుఁడేతెంచెనా

యనిసంశయముతోఁచి యక్రూరుఁడు రథమువంకఁ జూచెను. బలరామకృష్ణులు రథారూఢులయి యుండిరి. అక్రూరుఁడు మరల జలములలో మునింగెను. క్షీరాబ్ధిమధ్యంబుననున్న శ్రీమన్నారాయణుఁడు కృష్ణరూపమున మరలఁ బ్రత్యక్షమయ్యె. స్నానానంతర మక్రూరుఁడు శ్రీకృష్ణసన్నిధికివచ్చి తాఁగనిన చోద్యమునంతయు విన్నవించెను. సాయాహ్న సమయమున మథురాపురముఁ బ్రవేశించి రాజమార్గమునఁ గృష్ణుఁడేగుచుండ శృంగారసముద్రము వెల్లువిరిగి వచ్చెనాయని పురవాసులు సంతోషమున నుప్పొంగిరి. రజకుఁడు గజారూఢుండయి పోవుచు నక్రూరునయిన లెక్కసేయక బలరామకృష్ణులనుగూర్చి దురాలాపములఁ బలికెను శ్రీకృష్ణుఁడు రజకుని నేలఁగూలనేసి తాను కొన్నివస్త్రములను ధరించి మఱికొన్నిటిని బలునకర్పించెను. త్రివక్రార్పిత గంధమునలఁదుకొని వాసుదేవుఁడు సుప్రీతుఁడయి నిజకర స్పర్శమున నామెను నారీమణిం గావించి, ఆయుధాగారమునకేగి రుద్రదత్త ధనుర్వరమును భగ్నముగావించెను. కంసునకు వెఱపుతోఁచెను.

మల్లయుద్ధ వైశారద్య పరీక్షార్థము ప్రాతఃకాలమున సభచేయఁబడునని ఘోషింపఁబడెను. చోద్యముఁజూడవచ్చిన పౌరులకు జానపదులకు రాజాధిరాజులకు స్త్రీలకును మంచెలు నిర్మింపఁబడెను. ఉన్నతమంచముపై నమర్పఁబడిన సింహాసనమునఁ గంసుఁడు సుఖాసీనుండయియుండె. రంగముఖ ద్వారమునఁ గువలయాపీడాకరీంద్రము, చాణూరముష్టికాఖ్య మల్లయుద్ధ విశారదులు, దశాక్షౌహిణులకధిపతియగు సునీథుఁడను కంసానుజుఁడును, యుద్ధార్థము నియోగింపఁ బడియుండిరి. ఇకనేడ్గురు కంసానుజులాత్తాయుధులయి సదనమునకుఁ గాలుద్రవ్వుచుండిరి. బలసమేతుఁడయి కృష్ణుఁడు రంగముఖద్వారముఁజేరి మార్గముఁదొలఁగి పొమ్మని మావటివానికిఁ జెప్పెను. కాలచోదితుఁడయి మావటివాఁడు కృష్ణునెదుర్కొనుమని కరీంద్రమునకు సంజ్ఞచేసెను. కృష్ణుఁడుకరీంద్రమును దానిదంతముల

లోఁ బట్టిచీల్చి, మావటివానినిఁగూడ నంతమొందించెను.

రామకృష్ణులు రంగమధ్యమునఁ బ్రవేశించిరి. "రాజే దేవుఁడని విప్రోక్తులు నుడివెదరు. రాజునకుఁ బ్రియమొనర్చినచో సేవకుఁ డిహలోకమున నైశ్వర్యమును సర్వసుఖములను ననుభవించును. సమరమున నిజదేహమును రాజునకర్పించిన వీరులకు స్వర్గలోకము ప్రాప్తించును. ఏను నీకుఁ గర్దనమునకుఁ దగియున్నవాఁడ. ముష్టికుఁడు బలునకుఁ దగియున్నాఁడ" ని చాణూరుఁడు రామకృష్ణులను యుద్ధార్థము పిలిచెను. మహాశ్చర్యకర వీర్యంతము, మల్లయుద్ధరీతులం బ్రదర్శించి కృష్ణుఁడు చాణూరునిఁబట్టి శతవారములు త్రిప్పి త్రిప్పి గగనమున కెగవైచి యమపురికిఁ బంపెను. ఇటులబలునిచే ముష్టికుఁడు హతుఁడాయెను. పిదప ఘోరయుద్ధము ప్రాప్తించెను. కంసానుజులు ననేక సేనానులు హతులయిరి, కంసుఁడు పరమాప్త వేత్తలను రావించి కృష్ణునిఁ బరిమార్పుటకు తలపోయఁగను. ఇంద్రప్రేషిత రథముపై నెక్కి శ్రీకృష్ణుఁడు శత్రుసేనల నంతమొందించి, సింహాసనాసీనుఁడగు కంసుని కేశపాశమునుబట్టి యీడ్చి యరనిమిసములో మృతునిగావించెను. కంసునకు విష్ణుసాయుజ్యమబ్బెనని కొన్నిపురాణములందున్నది కంసదేహావిష్టుఁడగు వాయుదేవుఁడు విష్ణుపదము జేరెను. రాక్షసదేహముతోఁ గంసుఁడు తమోలోకమున కేగెను. విష్ణువిద్వేషులకుఁ బునరావృత్తిరహిత శాశ్వతదుఃఖము లబ్బునని సకలాగమ నిర్ణయమున్నది. బ్రహ్మరుద్రేంద్రాదులు కృష్ణునిపైఁ బుష్పవృష్టులఁ గురిపించిరి.

అధ్యాయము 14.

మాగధసంశ్రయమువలనఁ గంసుఁడు తండ్రినిఁ జావమొత్తి రాజ్యమునధిష్ఠించి పాలించుచుండెను. దేవకీవసుదేవులను కారాగృహమునుండి విడిపించి శ్రీకృష్ణుఁ డుగ్రసేనుని రాజ్యమందుంచెను. ఉపనయనానంతరము శ్రీకృష్ణుఁడు బలుని దోడ్కొని సాందీపునికడ కేగి విద్యలనభ్యసించి మృతుఁడైయున్న పుత్రుని యమలోకమునుండి రాబం

చి గురువరునకర్పించెను. ఉగ్రసేనుఁడు రాజ్యము పాలించుచుండఁ బూర్వఁజాలకఁ గంసభార్యలు మాగధునివద్దకేగి విలపించిరి. శివదత్తగదచే మధురాపురమును నాశనము చేయుటకు మాగధుఁడు య రాలోచనజేయుచున్న సమయమున నారదుఁడేగెను. ప్రస్తావవశమున న మధుర యెంతదూరమునన్నదని జరాసంధుఁడు ప్రశ్నచేసెను. నిజయోగ్యతకుఁ దగినటుల మునివర్యుఁడు సారికిఁ బ్రీతిచేయుటకు మాగధుని మోసముచేసెను. జర పాత్రికలవెంట మధురకువిచ్చేసెను. మధురకొక యోజన దూరమునఁ బట్టణనిర్మాణముగావించి కంసుఁడు జరసంధుఁ గాపురముబెట్టెను. మాగధప్రయుక్తగదాభిఘాతమునకు జరాపురముతోఁగూడ జరయు దగ్ధమయిపోయెను. గదయు నంతర్ధానమయి కైలాసమునకేగెను. అతిరోషమున మాగధుఁడనేకరాజుల నిరువదిమూడక్షౌహిణీల సేనలనుదోడ్కొని రణనీతులనతిక్రమించి మధురాపురమును ముట్టడించి "అల్పవీర్యుఁడగు గంసునకు నాపుత్త్రికలనేల నొసఁగితినని దుఃఖించుచున్నాను. నీవు మహాబలాఢ్యుఁడవని రౌహిణేయ నిన్నుఁజూచి యభినందించి లేవ పొంచర్షుటకు వనమునుఁగూర్చి చనుటకు నిశ్చితమనస్కుఁడనయి వచ్చితి" నని కృష్ణునితో విన్నవింపుఁడు" ని విందానువిందులను బంపెను. వాసుదేవుఁడీ దర్పోక్తుల నాలించి "ఇదిగోవచ్చుచున్నా" నని ప్రతివార్త నంపి సాత్యకి పురస్సరంబుగ సేనను భాగత్రయముగా విభజించి మూఁడు ద్వారములయందుంచి 'దక్షిణద్వారమున రణరంగమునకేగుమని బలునకానతిచ్చి, దారకగృహీత రథమునెక్కి తానుత్తరద్వారమున నేగెను. శార్ఙ్గాసి చక్రదర గదాద్యాయుధములు సభస్థలమునుండి దిగివచ్చి శ్రీకృష్ణువశమున నుండెను. శత్రుసైన్యమును బలుఁడు నాశనము చేయుచుండెను. మాగధుని వధించుటకు వాసుదేవుఁ డుగ్రసేనునిఁ బురోభాగమందుంచి వెనుకఁ దాకుండెను. కోపానల దీప్తులచే మండిపడుచు మాగధుఁడు "నాకొమరునిఁ జంపిన కృష్ణునాశకంచి సిగ్గులేకనాపై గెలువమనమువచ్చిన వా

కాత్ముని ముఖమునుఁ జూడనోపను. వృద్ధునిఁజంపిన నాకేమి యశస్సు సిద్ధించును. ఛీఛీ మరలిపొమ్ము" ని యుగ్రసేను నాక్షేపించెను. ఉగ్రసేన హస్తప్రముక్త బాణధారలకు మాగధుని ధనస్సు భగ్నం బయ్యె. శ్రీకృష్ణుఁడు మాగధుని విగతరథాయుధునిఁ గావించి హంసడిభక రుక్మిచేదిక కీచకపౌండ్రప మద్రరాజ సాల్వక లహ్వాదులనోడించెను. మాగధేతరులు పలువెత్తిపోయి ప్రాణములను దక్కించుకొనిరి. వేఱొక రథమునెక్కి మాగధుఁడు బలునితోఁ బోరుచుండెను. ముసలగదా ప్రహారములకు గిరులు వృక్షములు చూర్ణములయ్యె. ఈయుద్ధ మతిభయంకరముగా నుండెను. అలయక యెంతసేపు పోరినను బలమాగధులు సములయి యుండిరి. తుదకు ముసలప్రహారమునకు మాగధుఁడు మూర్ఛిల్లి బలునిచేఁ బట్టువడెను. ఏకలవ్యుఁడు మరలివచ్చి కృష్ణునకునోడి పలువెత్తెను. పాఱినవానినిఁ గొట్టుట ధర్మముకాదని సంకల్పమాత్రమున వాసుదేవుఁడు ప్రద్యుమ్నునిఁ బుట్టించెను. ఏకలవ్యునోడించి ప్రద్యుమ్నుఁడు మరల శ్రీకృష్ణ దేహమునఁజొచ్చి యుండెను. మాగధుని విడువుమని శ్రీకృష్ణుఁడు బలునకానతిచ్చె. సిగ్గువడి జరాసంధుఁడిలుజేరి, కంసపుత్త్రిని భోజరాజ్యమునకు నామమాత్రాధిపతిం జేసెను.

వనమునఁ బాండునందనులు దినదిన ప్రవర్ధమానులయి యుండిరి. ఫాల్గుని జన్మనక్షత్రోపేత దినమునఁ గుంతి బహుకార్యాసక్త యయి యుండె. వాసంతపవన సంస్పృష్ట గాత్రుఁడయి, భూపాలుఁడు నిజమనంబున మన్మథునకుఁ జోటిచ్చి ఫుల్లవనమునందు మాద్రితోఁగూడి శాపకారణమున విగతప్రాణుఁడయి నేలఁగూలెను. శచీరమణము నపేక్షించివచ్చిన శక్రునకు విఘ్నముగావించినకతనఁ బాండుభూపాలుఁడు మరుకేళియందు మృతుఁడగుటకు శక్రునిచే శప్తుఁడయ్యె. స్తోత్రముల యెడలను,దేవతల యెడలను స్వల్పాపరాధము చేయఁబడినను విశేషదండన విధింపఁబడవలయునని శాస్త్రనిర్ణయముకలదు. పతిమృతుఁడాయెనని మాద్రియేడ్వసాగెను. రో

దనము స్మరించి కుంతివలనిఁ జూచి విలపించి, సహగమనమునకు సిద్ధమాయెను. పరమకరుణా రసనంపూరిత సుమనస్కులగు మునివరులు పాండుపుత్త్రిల నోదార్చి సహగమన విషయమును గూర్చి చర్చింప సాగిరి. "మన్నిమిత్తమునఁ బతి మృతుఁడయ్యె. కావున నేను సహగమనము జేసెద" నని మాద్రిపలికెను. ఋషులు "నీవలు కుల ధర్మయుక్తములు. మఱియుఁ బాండుభూపాలుఁ డశ్వినీదేవతలకంటె నత్యధికుఁడు. ఉత్తము నొకనిఁ బత్నివయి నీచులను బ్రార్థించి సుతులఁ గనిన పాపము నీకు సిద్ధించెను. కావున సహగమనము నీకే తగియున్నద" నిమాద్రితోఁ బలికిరి. అప్పటికి ధర్మజుఁడు పదియేండ్లబాలుఁ డయియుండె. కుంతినిఁ బాండునందనులఁ దోడ్కొని మునివరులు హస్తినాపురము ప్రవేశించి పూర్వోక్తవృత్తాంతము నంతయు ధృతరాష్ట్రునకు విన్నవించిరి. ధృతరాష్ట్రుఁడు మొద్దువలె నూఱకుండె. భీష్ముఁడు మదిలో సంతసించె. విదురుఁడుత్సాహము నందెను. శకుని దుర్యోధనాదులు "పాండురాజు దివంగతుఁడయిన వెనుక పుత్త్రిలెట్లుదయించిరి? క్షేత్రజులని తెలెఁచుటకునయిన సంతానము బడయుటకుఁ గుంతికి నేబంధుగుల నుజ్ఞనొసంగిరి? మునివరుల పలుకులాశ్చర్యముగనున్నవ" నియాక్షేపించిరి. ఆకసమునుండి వాయుదేవుఁడు "వీరు గ్రాహ్యులనుటకు సందియము లేదు. తండ్రిసజీవుఁ డయియుండ ధర్మమరుదింద్రదభిషగ్వరులవలన నేవురు పాండవులుఁ బుట్టిరి. మీపితామహుఁడగు వ్యాసుఁడెఱుఁగు" నని పలికెను. వ్యాసాజ్ఞ వలన ధృతరాష్ట్రుఁడు నిజపుత్త్రిలతో సమముగాఁ బాండవులను బోషించుచుండెను. కృపుఁడు కురుపాండవులకు శస్త్రవిద్యాగురుఁడయి యొప్పె. బాలక్రీడలయందేమి, క్రీడాయుద్ధములందేమి కౌరవులందఱు భీమునికోడుచుండిరి. భీమపార్థులు హతులయిన వెనుక దుర్యోధనుఁడు నిష్కంటకముగా రాజ్యము పాలింపఁగలఁడని తలఁచి దుర్యోధన పక్షాశ్రితులు భీమపార్థవధార్థము రహస్యముగ నాలోచనలఁ జేయుచుండిరి. రుద్రదత్త విషమును శకునివలన శకుని సంగ్రహించి పాచకునిచే భీమునకుఁ బె

ద్రించెను. విషమిశ్రిత భక్ష్యభోజ్యములను భుజించి భీముడు సుఖముగా నుండెను. ప్రాసాదాగ్రభాగమున బవళించియుండ బాశములచే భీముని బంధించి గంగయందు బడద్రోసిరి. విస్మృతదేహుడయి వాయుజుడు ఆ పాశములను ఛేదించి గంగదాటి మరలివచ్చెను. పగవట్టి యెవ్వడు భీముడు తనను చంపునోయని సుయోధనుడు భీతినొంది భీమవధకై యుపాయము చెప్పుమని శకునిపాదములపై బడెను. భీముడు నిదురించుచుండ బద్మమహాపద్మ తక్షక కర్కోటక శంఖపాల మహాశంఖనామక సర్పగణములను బ్రయోగించిరి. ఫణిరాజుల కోరలు భగ్నములాయెను. నాగగణములను దూరముగా విసరివైచి వృకోదరుడు సూతునిబరిమార్చెను. «కృష్ణసంశ్రయమువలన భీముడు మృత్యువర్జితుడయి యున్నాడు. కావున గృష్ణవధకై మాగధునిఁ బురికొల్పవలెనని కౌరవులు నిశ్చయించిరి. మాగధుడు మథురను ముట్టడించి పరాజితుడయి సేనలతో మరలిపోయెను.

శిశుపాలదంతవక్త్రులు కుంతికి సోదరీపుత్త్రులు. మిత్రనామకమాత్యాంశతో కాహ్వాంశతో భీష్మకుడుదయించెను. రుక్మినామకప్రభాస వహ్నిపుత్రుడయిన శుచియొక్క యంశతో నిల్వలాఖ్యుడైత్యుడు భీష్మకునకు బుత్త్రుడయి జనించి రుక్మియను నామము చేనుండిన రథివలియుదయ్యె. అగ్నిపుత్త్రులగు బవమాన శుంధులయంశలతో గ్రథకైశికులు భీష్మకునకు ననుజులయి పుట్టిరి.

పాండవులపై కౌరవులకు ద్వేషభావము పుట్టెనని సకలదేశములయందు బ్రథితములయి యున్నవార్తలనాలించి కృష్ణుడక్రూరుని నాగపురమునకు బుత్తెంచెను. ధృతరాష్ట్రునింటనక్రూరుడు కొన్నినెలలుండి పాండవులకు గొందరు శత్రువులు, కొందరు మిత్రులు, కొందరు తటస్థులున్నారని నిశ్చయించి "రాజోత్తమా! పాండవులయెడల సమభావమును జరించితివేని వాసుదేవుడు నీకనుకూలుడగును వర్తింపుము. ధర్మార్థకామ మోక్షములు చేకూరును. విషమవృత్తినాశ్రయించితివేని యిహపరములకుటాపాదకమగునట్టి యొదుర్కొనినఫలోపలికెను

“అశ్వత్థామా! నీవు నజ్ఞానివి; శరీరాత్మధర్మములనెఱుఁగుదువు? జీవుఁడస్వతంత్రుఁడు. సర్వము నా దేవునివశమునున్నది. ఏనెంతవాఁడ ననిధృతరాష్ట్రి కుత్తరము చెప్పెను. “పోఁగాలమావచ్చియుండుట వలననీ కిట్టిదుష్టబుద్ధి పుట్టెను” ని ధృతరాష్ట్రునితో విదురుఁడు పలికె. భీమార్జుననకులసహదేవులను కంటఁ జూడ్కొని మతిలిపోయెను. స్వస్వయోగ్యతకుఁదగినరీతుల భీమపార్థులు కృష్ణునివలనఁ దత్త్వవిద్యనుగ్రహించిరి. శ్రీకృష్ణ సన్నిధియందుండి బలునివలన భీముఁడు గదావిద్యనభ్యసించెను. వాసుదేవుఁడు పార్థునకుఁ బరమాస్త్రవిద్యనొసఁగెను. ఉద్ధవునివలన నకులుఁడు నీతిశాస్త్రము నభ్యసించెను. “ఎల్లదేహధారుల హృదయాకాశమునందంతర్యామినయియున్నాననియు, భక్తజనులకు నక్షిగోచరుఁడనయి యుండెదననియు, మద్యోగసంసక్తులయియున్న నందాదుల కుపదేశించిరమ్ము”ని శ్రీకృష్ణుఁడుద్ధవుని గోకులమునకుఁ బుత్తెంచెను.

అధ్యాయము 15.

శ్రీకృష్ణసన్నిధియందు మూఁడేండ్లుండి భీమాదులు నాగపురమున కేగిరి. కృష్ణునివలనఁ బ్రదిష్టయందు విశోకుఁడుదయించె. ఇతఁడు నారదశిష్యుఁడు, పంచరాత్రాగమవేత్త; సారథ్యమునందు నతిరథికుఁడు; భీమునకు సారథియయియుండె. వ్యాసునివలనఁ దానేర్చిన తత్త్వవిద్యను భీముఁడు ఫల్గునాదులకు నుపదేశించుచుండె. క్రీడాయుద్ధములో బలుఁడు భీముని చేఁ బరాజితుఁడయ్యె. పాండవులెల్లరును విష్ణుపూజాతత్పరులయి వర్తిలుచుండిరి.

ధర్మశ్రవణశీలుఁడయి పరులను బాధింపనొల్లక ద్రోణుఁడు హస్తినాపురమునఁ గాలము గడపుచుండెను. అశ్వత్థామ దుర్యోధనాదులతోఁగూడి యాడుచుండెఁ; పయఃపానము చేయుచున్న రాజపుత్త్రులఁ జూచి క్షీరములకొఱకుఁ దల్లిని యాచించెను. ఏమియుఁ దోఁచక గుడోదకమునందుఁ బిష్టమును గలిపి, కృపి పుత్త్రునకిచ్చెను. విప్రకుమారుఁ డొకదినమున శాంతుఁడయి పడియుండెఁ. దుర్యో

ఘనాదులు క్షీరములం ద్రావించిరి. ఈక్షీరముల మాధుర్యమున కచ్చెరువొంది, స్వచ్ఛమయిన క్షీరముల నొసఁగుమని బాలుఁ డేడ్వ సాగెను. జాలినొంది ద్రోణుఁడు "గోవునకయి ఎవ్వనికడ కేగుదును? ప్రతిగ్రహము దోసములకు మూలము. సర్వమునకుఁ బ్రభుఁడగు విష్ణువేడే నాకుఁదల్లియుఁ దండ్రియు, గురుండుసఖుఁడు. అతఁడు సర్వస్వతంత్రుఁడు, సర్వకామదుఁడు" అని విచారించి భార్గవ రాముని సమ్ముఖమున కేగి, పాడియావుకొఱకు యాచించెను. "దేవాంశతోఁబుట్టిన వారందఱు పాండవులకొఱకు హతుల కావలయును. సంసారావస్థయందెంత సుఖాతిశయముండినను, స్వోచితానందమెప్పుడు ప్రాప్తించునోయని దేవతలు సర్వదా నిరీక్షించు చుండెదరు. దేవతల సంతానమునకుఁ బుట్టినవారలు ప్రాయశః నూఱు తరములవఱకు దుష్టులయి వర్తిల్లెదరు. దేవతల వీర్య మమోఘము; సంతానోచ్ఛేదము గావింపుటకు నొల్లరు. దేవతలు పుడమిపైనున్నంతకాలము కలి తలయెత్తఁడు. కావున సురగణము, తత్సంతానము హతము గావింపవలయుననుటకు సందియము లేదు. భూభార నాశనక్రియకు ద్రోణాశ్వత్థామలు ముఖ్యకర్తలయి యుండవలయున"ని భార్గవుఁడు మదినెంచి, నగుచు "విప్రవర్యా! ఏననంతశక్తియుక్తుఁడనగుదును; సకలేశ్వరుఁడనగుదు. కాని సర్వమునుద్యజించితిని. నాయొద్ద ధనమేమియును లేదు. తత్త్వజ్ఞానము, శార్ఙ్గధనస్సు, నేనుమాత్రము మిగిలియున్నారము. ఈమూటిలో నీకేమిగావలయునో విచారించిపలుకుమ"ని యానతిచ్చెను. ద్రోణుఁడు "నిను భజించినవారలకు నిరతిశయానందపదము సిద్ధించును. సర్వలోకపాలకుఁడవగుటవలన సచ్ఛాస్త్రములతో నీకుఁ బనియుండును. విప్రులకు నస్త్రవిద్యలతో నేమగును? అతీంద్రియవిషయములను ప్రత్యక్షముగాఁ దెలుపఁగల బ్రహ్మవిద్య నొసంగుమ"ని ప్రార్థించెను. గోవునుమఱచి పండ్రెండేండ్లు భార్గవసన్నిధినుండి ద్రోణుఁడు సమస్త శస్త్రాస్త్రవిద్యలను బ్రహ్మవిద్యను సమగ్రముగా నభ్యసించెను;

గోవుపై నాశదీఱక, ద్రోణుఁడు "అర్ధరాజ్యము నిచ్చెదనని ద్రుపదరాజు తొల్లి వాగ్దానముజేసెను. వానినిఁజూచి యింటికేగవలయున"ని నిశ్చయించుకొనెను. ద్రుపదుఁడు "ఎవ్వఁడవీవు? ధనికునకు రిక్తుఁడును, పండితునకు మూర్ఖుండును, రాజునకు సేవకుఁడును, సఖులెట్లగుదురు? మతిపోయి పలుకుచున్నావు. తిరిపెమెత్తుకొని జీవించు విప్రాధమునకు నాతోఁజెలిమి యెటుల్లసిద్ధించెను? నిన్నునేనెఱుఁగను. వచ్చినమార్గముఁబట్టి యీ తిరయమున నేగుమ"ని ద్రోణుని వెడలఁగొట్టెను. పరమశాంతిస్వభావుఁడయ్యు, ద్రోణుని కాసమయమున విష్ణుమాయవలనఁ గోపాగ్ని ప్రజ్వలించెను. "ద్రుపదుఁడెంత మదాంధుఁడయ్యె? శిష్యునియర్థమాచార్యున దగుటవలనఁ బ్రతిగ్రహరూప పాపమంటదని తలఁచి వీనికడకు వచ్చితిని. తిరస్కారభావమునఁ బోపొమ్మని యవమానించిన దురాత్ముని మదమణఁచుటకుఁ గౌరవులకునస్త్రవిద్య నుపదేశించెదన"ని ద్రోణుఁడు నిశ్చయించుకొని హస్తినాపురము జేరవచ్చెను. పురబాహ్యస్థలమందుఁ గురుపాండవులు కందుకక్రీడాలోలులయి యుండిరి. ధర్మజుని హస్తగతంబయిన కందుకము, ముద్దుటుంగరము కరాగ్రమునుండి జారికూపిలోఁబడెను. రాజకుమారులు తెల్లఁబోయి చూచుచుండిరి. కూపముఁజొచ్చి కందుకము నుంగరము నరనిమిషములోఁ దెచ్చి యిచ్చెదనని భీముఁడు పలుకుచుండెను. ద్రోణుఁడు "ఛీఛీ! భరతవంశమునబుట్టి యస్త్రవిద్యాగంధము నెఱుఁగని మూఢులయితిర"ని యాక్షేపించెను. "అస్త్రప్రయోగముచేఁ గందుకమును, ముద్రికనెటులఁ గూపాధః ప్రదేశమునుండి యెత్తియిచ్చెదరో దయచేసి చూపుఁడ"ని బాలకులు ప్రార్థించిరి. తృణశతముల నభిమంత్రించి ప్రయోగించి కందుకమును ముద్రికనెత్తి ద్రోణుఁడు బాలురకర్పించి "జీవనోపాయముఁ గల్పింపుఁడ"ని యడిగెను. యథేష్ట విత్తాశన పానముల నొసఁగెదనని ధర్మజుఁడు ప్రతిజ్ఞబట్టి మీరెవ్వరని ద్రోణు నడిగెను; భీష్మునకేను కృతపరిచయుఁడనని యుత్తరముచెప్పెను.

గజాహ్వయనార్థము ద్రోణుఁడేగిన వెనుక నశ్వత్థామ ధార్తరాష్ట్రులతోఁ జెలిమియూని, ఉంఛవృత్తిచేఁ గాలము గడుపుచుండెను. ద్రోణుఁడు పరశురామునివద్ద విద్యాభ్యాసము చేయుచుండెనని నారదులవలన భీష్మునకు విదితమయ్యె. కృష్ణవర్ణుఁడనియు వృద్ధుఁడనియు బాలురు సెప్పిన యానవాళ్ళచే వచ్చినవాడు ద్రోణుఁడేయని నిశ్చయించి భీష్ముఁడు బాలురను వెంటఁదోడ్కొని ద్రోణునకర్పించెను. "మన్మనోరథము బూరించినవానిని ధనుర్వేత్తలలో నగ్రగణ్యునిఁ జేసెద" నని ద్రోణుఁడు శపథపూర్వకముగాఁ బలికెను. "నేన"ని యర్జునుఁడు ముందంజవేసెను. కృష్ణునివలనఁ బార్థుఁడందిన దివ్యాస్త్రములన్నియు నాపత్కాలములందు మాత్రము పయోగించును. గురుమనోరథ సంపూరణ సంసూచక వాక్యమును భీముఁడేల సెప్పక యూరకుండెనని శంకపుట్టును. "భీష్మాదులతో సంగరము ప్రాప్తించుట నిక్కము. గురుజనముతోఁ బోరుటనాకుఁ దగదు" ని తలఁచి భీముఁడూరకుండి పార్థున కనుజ్ఞనొసఁగెనని ప్రమాణవాక్యములున్నవి. స్వభావసిద్ధ ప్రజ్ఞాబలమున భీముఁడు సర్వాస్త్రవేత్తయయి యుండెను. పార్థుని సకలాస్త్రవేత్తగాఁ జేయుటకై యర్జునునిచే గురుదక్షిణఁ జేయించెననియుఁ బ్రమాణములున్నవి. శ్రీకృష్ణ సంరక్షణమువలనను, స్వబాహువీర్యమువలనను శత్రువధఁ జేయఁగలనని భీమునకు దృఢవిశ్వాసము కలదు. గుహ్యాస్త్రములను నయితము ద్రోణుఁ డర్జునున కుపదేశించెను. ఏకలవ్యుఁడును కర్ణుఁడును ద్రోణు నుపసర్పించి, అస్త్రవిద్య నుపదేశింపుమని ప్రార్థించిరి. ఒకఁడు సూతుఁడు, వేఱొకఁడు నిషాదుఁడు, కావున మీకు నేర్పనని ద్రోణుఁడు పలికెను.

విద్యాలోభమువలనఁ గర్ణుఁడు విప్రవేషముదాల్చి పరశురామునివద్దకేగి శిక్షింపుమని ప్రార్థించెను. కర్ణుని స్వరూపము నెఱిఁగియు భార్గవుఁడు భవిష్యత్కార్యసిద్ధికై దివ్యాస్త్రముల నొసంగెను. పార్థునిఁ బరిమార్చుటకు గర్ణుఁడు సమర్థుండగునని సుయోధనునకు

విశ్వాసముపుట్టుటకై విద్దెలను కర్ణునకు భార్గవుఁడిచ్చెనని ప్రమాణ వాక్యములు కలవు. కర్ణవధరూప మహాత్కార్యమునకుఁ గారణముఁ గల్పించుటకు భార్గవుఁడు కర్ణునితొడపైఁ దలనిడి నిదురించుచున్న వానివలెఁ బడియుండెను. శాపకారణమున హేలినామక రాక్షసుఁడు కర్ణునితొడపైఁజేరి పీడించుచుండె; రక్తధారలు ప్రవహించుచుండినను కర్ణుఁడు చెక్కుచెదరకఁ గూర్చుండెను. నిదుర మేల్కాంచి రాముఁడు "అపవిత్రములగు రుధిరధారలకెటుల సహించితివ" ని కర్ణునడిగెను. "విద్యాలోభమువలన నబద్ధమాడితిని"ని గురువరుని పాదములపైఁ బడెను. భార్గవుఁడు రాక్షసుని శాపవిముక్తునిఁజేసి "కర్ణా! నీవిక నేగుము. విరోధినిఁ జంపుటకు నీవిద్దెలుపయోగించవు. ఆపత్కాలములందు విద్యలను మఱచియుండెదవు"ని శాపము బెట్టెను.

ఏకలవ్యుఁడు ద్రోణాకృతిపురోభాగమున నస్త్రవిద్యను సంపూర్ణముగా సాధించెను. పాండవులతోఁగలసి ధార్తరాష్ట్రులు వనవిహారమున కేగిరి. మూలుగుచుఁబడియున్న సారమేయమును ధర్మజుఁడు పరికించి దీనినెవ్వఁడో దూరప్రదేశముననుండి శబ్దవేధిని ప్రయోగించి పడఁగొట్టెనని నుడివెను. రాకొమరు లరణ్యమునంతయుఁ బరీక్షించి యొకమూలను మృత్ప్రతిమను తత్పురోభాగమున ధనుర్విద్యాభ్యాసకునిఁ జూచిరి. అర్జునుఁడు శబ్దవేధి నెఱుఁగఁడు. అతఁడతిరయమున నేగి యీవిద్యనేలఁ జెప్పకుంటివని ద్రోణునడిగెను. ద్రోణార్జునులు వనేచరునకే తెంచిరి. గురువరునకు నమస్కరించియుచితాసనముపైఁ గూర్చుండఁబెట్టి "త్వదీయాకృతి ప్రభావమున నెల్లవిద్యలు సిద్ధించెనని" ఏకలవ్యుఁడు భక్తిపూర్వకముగా విన్నవించెను. ఏకలవ్యుఁడు తొలుతఁ బిశాచకులము వలన నస్త్రవిద్యల నభ్యసించి బ్రహ్మాస్త్ర ప్రాప్తికై ద్రోణాకృతినుపాసించెనని పురాణాంతరమందుఁ జెప్పఁబడియున్నది. శిష్యుని దక్షిణాంగుష్ఠమును ద్రోణుఁడు దక్షిణగాఁ గైకొని పార్థుని నేకలవ్యునితో సమునిఁగావించెను.

అధ్యాయము 16.

మాగధుఁ డనేక సేనలతో మధురపై దండెత్తివచ్చెను. "శత్రుఁడాకస్మికముగ వచ్చెను. అత్యల్పసేనలతో బలవంతు నెదుర్కొనుట సమరనీతి కాదని లోకమునకుఁ దెలుపవలయు. మాగధుఁడు రాజ్యకాంక్షచే వచ్చినవాఁడు కాడు బలునితోఁగూడి యదృశ్యుఁడ నయితినేని, మాగధుఁడు మరలిపోవున" ని తలఁచి కృష్ణుఁడు నిజయోగప్రభావమున గోమంతమున కేగెను.

విష్ణుసందర్శనార్థము బలిగుప్తస్థానమున కేగి ఆసురభావమున విష్ణుదేవుని కిరీటమును దీసికొని పఱువెత్తెను. సుపర్ణుఁడు బలివెంటఁ బాతాళమున కేగి కిరీటమును గోమంతమునకుఁదెచ్చి కృష్ణున కర్పించి 'వలయునప్పుడువచ్చి సేవించెదన' ని విన్నవించి వైకుంఠమున కేగెను.

ఇందిరాంశతో జనించిన వారుణి బలునకుఁ బత్నియయ్యె; కాంతియను వేఱొక భార్యయునుండెను. భార్యలతోఁగూడి బలుఁడు గోమంతమునఁ గ్రీడాలోలుఁడయి యుండె.

మాగధుఁడు గోమంతమున కగ్నిఁబెట్టెను. శ్రీకృష్ణపాద సంఘట్టనలకు గిరీంద్రాంతర్గత జలధారలుప్పొంగి వెల్లువలయి ప్రవహించి వహ్నిదీప్తుల నార్పెను. రామకృష్ణులు శత్రుసైన్యము లపైఁబడి నాశనక్రియ నారంభించిరి. ఏకలవ్య హంసడిచిక కీచక శిశుపాల రుక్మి సాల్వపౌండ్రక భగదత్త దంతవక్త్రాది మహావీరు లందఱు శరతతులచేఁ గృష్ణునినరికట్టిగిరులను వృక్షములఁ బెకలించి ప్రయోగించిరి. సోమదత్త భూరిశ్రవ ద్రుపద విరాట బాహ్లికాదులు హరిపదభక్తులయి యుండినను మాగధునకు వెఱచి విధిలేక యుద్ధమునకుసిద్ధమయిరి. శ్రీకృష్ణుఁడరిబలమును బరీక్షించుచుండఁద డవుచేయఁదగదనిబలుఁడు చెప్పినపలుకులనాలించివాసుదేవుడునిజశార్ఙ్గముచే రాజాధిరాజుల రథములను, హయములను, శస్త్రాస్త్రములను నాశముచేసెను. భూపాలుర దేహములవెంట రక్తము వెడ

లుచుండె. బలరామ హస్తప్రముక్త ముసలప్రహారమునకు మాగధుఁడు మూర్ఛిల్లి మరల లబ్ధసంజ్ఞుఁడయి బలుని మూర్ఛిలఁగొట్టెను. శ్రీకృష్ణుఁడు మాగధుని గదతోఁగొట్టెను. మూర్ఛఁదెలిసి రౌహిణేయుఁడు ముసలమునెత్తి మాగధునిఁ జంపుటకు సిద్ధపడెను. "ఇత్తఱి నూఱకుండుమ" ని గగనతలమునుండి వాయుదేవుఁడు పలికెను. రౌద్రాంశమునదమఘోషుఁ డాస్వరభావ వివర్జితుఁడయి బలరామకృష్ణులను శరణుఁజొచ్చెను. పూర్వజన్మమున నీతఁడు త్రిజటకుఁ బుత్త్రుఁడయిన్న దనునామెక రాక్షసుఁడు. శ్రీకృష్ణుఁడు దమఘోషుఁడునుకరవీరపురము ప్రవేశించిరి. వసుదేవునకు వాసుదేవుఁడను వేఱొకపుత్త్రుఁడు కలఁడు; ఈతఁడాదిత్య వరదర్పితుఁడు, సూర్యదత్త రథమునెక్కి శ్రీకృష్ణునెదుర్కొని రణమందు హతుఁడయ్యె. ఈతని పుత్త్రుని రాజ్యమందుంచి కృష్ణుఁడు చేదిప బలరామ సమేతుఁడయి సుఖముగా నిలుజేరెను.

అధ్యాయము. 17.

శ్రీకృష్ణుని సెలవుఁగైకొని చేదిపతిగృహమున కేగినవెనుక, రుక్మిణీస్వయంవరవార్తశ్రుతిగతమయ్యె. శ్రీహరిసేవకై లక్ష్మిరుక్మిణీరూపమున నవతరించెను. ఈపెకు రుక్మియను వాఁడగ్రజుఁడు రుక్మిణిని వాసుదేవున కర్పింపవలదని భీష్మకాది వృద్ధులను వారించిన దురాత్ముఁడీతఁడె. సాల్వపౌండ్రక చేదిపాదులతోఁగలసి మాగధుఁడు స్వయంవరార్థము కుండినకేతెంచెను. గరుడారూఢుండయి కృష్ణుఁడును విచ్చేసెను. మాగధాదివీరులకు గుండెలలో దాలుపడెను. సువర్ణ పక్షోద్ధిత వాయుప్రసారములకు మాగధాదులు మూర్ఛిల్లిరి. "రుక్మిణీ స్వయంవరము సుఖమునకు రాదాయె. ఏమికీడుమూడునోగదా" యని జరాసంధుఁడు వెలవెలఁబోవుచుఁ దక్కిన నృపులతోఁ బలికెను. శిశుపాల దంతవక్త్రులుఁ శ్రీకృష్ణుఁ డాదినారాయణుఁడనియు నాతనిఁ బూజించిన భక్తులకు సమస్తశుభము లగునని యమునివరులు పఠించిన పలుకులబద్ధములు కావు. స్వయంవరము

రహస్యమున, ప్రవర్తింపఁజేయఁ బూనితిమి, ఆప్రయత్నము విఫలంబయ్యె. అధికులతోఁ గదనమనర్థమునకు హేతువగును. సుఖము నపేక్షించితిరేని, కృష్ణునితో మైత్రీభావమునఁ జరించుట వరమని తోఁచుచున్నద"ని చెప్పిరి. ఈపలుకులకు మాగధుఁడు మండిపడెను. సాల్వుఁడును కోపోద్దీపిత గాత్రుఁడయి "చేతఁగాని శిశుపాల దంతవక్త్రులవలనఁ గార్యములగునా? శ్రీకృష్ణుఁ డాదినారాయణుఁడే. విష్ణువిరోధుల మారణమునకై యాదవకులమున నవతరించెను. మనము దానవేశ్వరులము. విష్ణునకుఁ బ్రతీకారములఁ జేయుటకు నుద్యమించితిమి. స్వధర్మమునందు మృతినొందితిమేని స్వర్గాది సుఖములబ్బును. హరి మనకువిరోధి. స్వప్నమందయిన నాతనితోఁ జెలిమితగదు. మనపాలిట రుద్రుఁడును మాగధుఁడును కలర"ని పలికెను. ఈపలుకులకు జరాసంధుఁడు సంతసించెను. శిశుపాల దంతవక్త్రులు సయితము వాసుదేవునిపైఁ గత్తిఁగట్టిరి. వచ్చిన కలిపురుషులలోఁ "గొందఱు కృష్ణుఁడు త్రిలోకసుందరుఁడు, స్వబాహుబలముచే నెల్లలోకముల నేలుచున్నాడు. రుక్మిణియుఁ ద్రిలోకసుందరి; కృష్ణునిఁదక్క నన్యులను లెక్కసేయదు. మనయాటలిక సాగవు. యశోహానియు నగును. రుక్మిణీ కృష్ణులు పరస్పర ముఖావలోకనము జేయకమున్నె, కృష్ణునిఁ బొఱిఁదోలుటకు నుపాయముఁ జూడనగు. అర్ఘ్యమయిన బాద్యమయిన నాసనమయినఁ గృష్ణునకీయఁదగదు. అందఱు మున్నతాసనములపైఁ గూర్చుండి ప్రత్యుత్థానాది సత్క్రియలఁ జేయక యూఱకుంటిమేని ఏ మొగము పెట్టుకొని వాసుదేవుఁడు విచ్చేయును? అతఁడేగినవెనుక స్వయంవరము ప్రవర్తింపఁ జేయనగు"నని నుడివిరి. భీష్మకైశికులీదురాలోచనలను లెక్కసేయక శ్రీకృష్ణునకు నమస్కరించియుచితాసనమునఁ గూర్చుండబెట్టి సముచితసత్కారములఁ గావించిరి. ఆకసమునుండి దివ్యపురుషుఁడొకఁడుడిగివచ్చి "ఏను దేవదూతను ఇంద్రునిపంపున నీకటకమునకు వచ్చితిని. శ్రీకృష్ణుఁడు నాకునత్యంతప్రియుఁడు; అతఁడ

దినారాయణుఁడు రుక్మిణిజగన్మాతయగులక్ష్మి. వాసుదేవునకు సామ్రాజ్యాభిషేకముగావింపుమని సురనాయకుఁడానతిచ్చెను. అటులఁ జేయకున్నచో నింటిరేని మీతలలపైఁ బిడుగులుపడున" నిమాగధాదులకుఁ జెప్పెను. "అహో! కాలగతి మీఱియున్నది. కృష్ణసంశ్రయము కలదని శక్రునకు గర్వముదయించెను. కాలమునకుఁ గట్టుపడియుండుట వరంబని తోఁచుచున్నది. అవధ్యత్వరూపవరదర్పితుండగు దనునామకరాక్షసుఁడు పూర్వమింద్రవజ్రప్రతాడితుండయి మృతినొందెను. మీలోఁ గొందఱొప్పుకొనుఁడు" నీజరాసంధుఁడు రహస్యమునఁ బలికెను. దేవకార్యసంసిద్ధికై రుక్మిసాల్వచేదిప మాగధులకుమాత్రము శ్రీకృష్ణసంశ్రయముపేక్షించుటకు మనసుపుట్టదాయెను. మిగిలినభూపాలురందఱు నభస్థలమునుండిడిగివచ్చిన సింహాసనముపైఁ గృష్ణునిఁ గూర్చుండబెట్టి యభిషేకములొనర్చిరి.

"రుక్మిణికై స్వయంవరముఁ జాటించితివి. స్వయంవరమువలన నీకు శుభమగునని తలఁపకుము. నీసుత సాక్షాద్రమాదేవి హరికి నర్పించకుంటివేని శ్రీయావిహీనుఁడవయిపోయెదవు. ఇదిగో చూడుము" ని శౌరి పలుకుచు ననంతశీర్ష బాహుకంబయి, నిస్సీమ తేజోవిరాజితంబయి, విచిత్రమౌళికుండలాంగదోరుహారనూపురాద్యనేకాలంకారశోభితంబయి, జ్వలత్కౌస్తుభాది నానావిధమాణిక్యప్రభాభాసమానంబయి, శుభాంబరాలంకృతంబయి విరాజిల్లెడు విశ్వరూపము బ్రదర్శించి "రుక్మిణీదేవి యెటులనున్నదో చూచితివా" యనియడిగెను. భీష్మకుఁడు వణఁకుచు "దేవా! నీదివ్యరూపముఁ జూడఁజాలను రక్షింపుము" నిమ్రొక్కెను. పక్షివాహనముపెక్కి కృష్ణుఁడు నిజధామమునకేగెను. వరుణుఁడును, జనకచక్రవర్తియు, శ్రీహరిమహాత్మ్యము నెఱిఁగి యాతనికి నిజపుత్రికల నర్పించుటకు స్వయంవరముఁ గావించిరి. ఆట్టిజ్ఞానము భీష్మకునకు లేకుండుటవలన విశ్వరూపము ప్రదర్శింపఁ బడెనని ప్రమాణములున్నవి.

శార్ఙ్గభద్రుఁడు సాల్వదుఁడుఁ జూచి "ఛీఛీ! హీనావశములా?

శాల్వునా ? మీకట్టుబాటులెట్లుఁబోయెను ? నృపోత్తమాంగణమునఁ గృష్ణుఁడగ్రపీఠము నెక్కి మహారాజాధి రాజనిబిరుదునందెను. హరి నోడించి చేదిపునకు రుక్మిణినెటులఁ గట్టిపెట్టఁ గలవో నరపాలకులు విచారించి యుపాయముఁ జెప్పుఁడు. బలపరాక్రమములందు సన్నుతించిన చేదిపుఁడు నాకు దత్తపుత్త్రుఁడు. సురూపవతియగు రుక్మిణి చేదిపునకుఁ దగియున్నద" నిపలికెను. సాల్వుఁడు "స్వయంవరమునివర్తింపఁబడెనేని, రుక్మి చెలియలను నీపుత్త్రునకిచ్చి పరిణయమొనర్చును. భీష్మకుఁడువృద్ధుఁడు, దుర్బలుఁడు, పుత్త్రునకెదురాడఁడు. ఎటులయిన రుక్మిణి కృష్ణునివరించును. ఏయుపాయముచేనయిన కృష్ణవధకై యత్నించుటమంచిది. నా కొకయుపాయము తోచుచున్నది. నైష్ఠికబ్రహ్మచర్యవ్రతరతుఁడగు గర్గునకుఁబ్రారబ్ధవశమున షండత్వముప్రాప్తించెను. శాలకుఁడు చెప్పిన పరిహాసవాక్యములనాలించి 'షండా' యనియాదవులు మునివరునిఁబిలిచిరి. దైత్యావేశమువలన గర్గుఁడు "కృష్ణసంశ్రయమువలనఁగదా యాదవులనన్నవమానించిరి. కృష్ణుడుచచ్చెనేని యాదవులగతి తెలియఁబడున" నితలఁచి యొకసంవత్సరమాయసచూర్ణమును భుజించుచు రౌద్రతపమొనర్చెను. రుద్రుఁడు ప్రత్యక్షమయి పుత్త్రుఁడుపుట్టునని యానతిచ్చెను. దైత్యావేశమున నొడలుఁదెలియక మునివరుఁడొక మ్లేచ్ఛస్త్రీయందుఁ బుత్త్రునిఁగని యావనరాజునకర్పించెను. పిదపమునివరుఁడుపశ్చాత్తాపమునొంది సాత్త్వికతపోనిష్ఠనుండెను. గర్గపుత్త్రుఁడగు కాలుఁడు యావనరాజుచేనభిషిక్తుఁడయి కృష్ణవధకై నిరీక్షించుచుండె. ఈతఁడు శంకరభక్తాగ్రేసరుఁడు, రాజేంద్రా! నీశిష్యుఁడు, బలోద్ధతుఁడు, పలయుసంతసేనలకధికారి. నిముసములో వానిఁదోడ్కొనివచ్చెద" నని మాగధునితోఁబలికెను.

కిరీటాద్యనేకాలంకార భూషితంబగు శిరమును వంచుకొని మాగధుఁడు "సాల్వా! చాలుఁజాలు. బార్హద్రథుఁడని పేరుబెట్టుకొని, గిరీశునకు ముఖ్యభక్తుడనయి, మీకు గురుండనయి, సమస్త భూ

పాలవర్గయుతునకుఁ బ్రభుఁడనయి కాలనామకుని నేనెటుల యాచింపఁ దను? ఈయుపాయముఁ జెప్పుటకు నోరెటులాడెను ?” అని పలికెను. సాల్వుఁడు “త్వచ్ఛిష్య కృతకార్యము లన్యకృత కార్యములగునా? భూపాలురు దానవర్గము లచేఁ గార్యములను సాధించెదరు. త్వద్బలాశ్రయమునఁ గార్యములందుఁ బ్రవర్తించుచున్నాము. కుఠారసహాయమునఁ బురుషులు కార్యములను సాధించెదరు. కావన్మాత్రమున బురుషుఁ డశక్తుఁడని తలంపఁబడఁడు. కుఠారమువలె మేమందఱము మీకు సాధనములయి యున్నారము. కృష్ణవధకై కాలుఁడుదయించెను. కావున నాతని సహాయము నపేక్షించితిన”ని విన్నవించెను. సాల్వుఁడంతట సౌభవిమానము నెక్కి కాలుని యంతికమునకేగి యనేకాక్షౌహిణీల సేనలతో వానిఁదోడ్తెచ్చెను. శ్రీకృష్ణుఁడు సర్వము నెఱిఁగి “సముద్రమధ్యమునఁ బురనిర్మాణము గావించి యాదవుల నచ్చోటునకుఁ గొంపోవనగున”ని తలంచి సంకల్పమాత్రమున ద్వారకను నిర్మించి లావణోదకము నంతయు మధురోదకముగఁ జేసెను. శక్రదత్త సుధార్మికనామసభఁ దెచ్చి వాయుదేవుఁ డర్పించెను. దేవతలందఱు స్వస్వయోగ్యతకుఁ దగిన టుల్ల వల్లయుపదార్థముల నర్పించిరి. నిజయోగమహిమచే వాసుదేవుఁడు క్షణకాలములో మధురాపురవాసులనెల్ల కుశస్థలమునఁ గాపురముబెట్టెను. నిఖిలభువనైకకర్తకు ద్వారకనిర్మాణము, వృష్ణిజనసంరక్షణ మేపాటిపనులు ? నిరాయుధుండనయి రణరంగమునఁ జొచ్చితినేని యావనుఁడును నిరాయుధుండయి యుద్ధమునలుపునని మదిలో నెంచి వాసుదేవుఁ డాయుధములను వీడి రణరంగము బ్రవేశించి కృష్ణసర్పమును ఘటమందునిచి యావనునకుఁ బంపెను. చీమలతో నాఘటమును బూరించి యావనుఁడు మఱలఁబంపెను. ముష్టియుద్ధములో యావనుఁడోడి, రథము నెక్కి వాసుదేవునిపై శస్త్రాస్త్రవృష్టులఁ గురిపించెను. శ్రీకృష్ణహస్త ప్రముక్త బాణతతులకు యావనుని యరదము భగ్నమయ్యె. హయములు హతమా

వెను. యావనుఁడు నేలపైఁబడి మూర్ఛిల్లెను. కృష్ణుఁడు భీతినొంది పలుగిడుచుండెనని తలఁచి యావనుఁడు కృష్ణునిఁ దఱుముచు నేగెను. వాసుదేవుఁడు గుహాంతర్భాగముఁజొచ్చి యదృశ్యుఁడయ్యె. యోగనిద్రాపరవశుఁడయి పడియున్న ముచుకుందుని యావనుఁడు పాదములతోఁ దన్నెను. శాపకారణమునఁ గాలుఁడు ముచుకుందుని కోపానలదృష్టి ప్రసరించినమాత్రమున భస్మమయి పోయెను. అంతటఁ బ్రత్యక్షమయిన శ్రీకృష్ణునకు నమస్కరించి ముచుకుందుఁడు తపమాచరించుటకు స్వాశ్రమమున కేగెను. గుహాపురోభాగమున మాగధాదులు యావనునికొఱకై యెదురు చూచుచుండిరి. కృష్ణుఁడు సాల్వపౌండ్రక చేదిప జరాసంధాదులనుమూర్ఛిలఁగొట్టి క్షణములోఁ కుశస్థలి కేగెను. మాగధాదులు కుండిన కేగి చేదిపునకు రుక్మిణి నర్పించుటకు దలఁచిరి. ఈవార్తనెఱిఁగి రుక్మిణి హరిసన్నిధికి ద్విజోత్తమునిఁ బుత్తెంచెను. క్షణములో వాసుదేవుఁడు కుండిన కేతెంచెను. సహాయార్థము బలుఁడు యాదవసేనలను దోడ్కొని వచ్చెను.

రుక్మి, జరాసంధు నవలోకించి "ఇదిగో చూడుము. శ్రీకృష్ణుఁడు శార్ఙ్గపాణియయి వచ్చుచున్నాఁడు. ఇంద్రాణీ పూజకై రుక్మిణిదేవళమున కేగెను. ఎటులసంరక్షించెదరో!" యని పలికెను. సమస్తభూపాలురు కనులఁదెఱచి చూచుచుండఁ గృష్ణుఁడు రుక్మిణినిరథమున నిడికొని చనెను. మెల్లమెల్లగాఁ గొందఱిని వాసుదేవుఁడోడించెను. హలాయుధునిచేఁ గొందఱు పరాజితులయిరి. సిగ్గుపడి మాగధుఁడు మరలిపోయెను. మించిపోయెనని పెండ్లికొమరుఁడు కృష్ణునిపై బాణవృష్టులఁ గురిపించెను. చేదిపుని సాత్యకి మూర్ఛలఁగొట్టెను. ఏకలవ్యాదివీరులతోఁ గలసి రుక్మి శ్రీకృష్ణునిపై శరములనేసెను. శ్రీకృష్ణుఁడు కాలానలశరమును సంధించెను. ఏకలవ్యుఁడు భీతుఁడయి వఱువెత్తెను. శ్రీకృష్ణుని రథముపైనెక్కి రుక్మివాసుదేవు నెదుర్కొనెను. అగ్రజునిరక్షింపుమని రుక్మిణి వేడుకొనెను. అంతట శ్రీకృష్ణుఁ

డు రుక్మిని బంధించి చూడునిగావించి యవమానించి పంపెను. శిశుపాల
నకు గార్యములగునని సాల్వుడు కృష్ణునెదుర్కొని యుద్ధమున నోడిపోయి
తలఁ మూర్ఛిల్లెను. « యాదవుల దౌర్జన్యమున ద్వారకనందలి
బరిమార్చెద » నని ప్రతిజ్ఞబట్టి సాల్వుఁడు శివునిగూర్చి తపమొనర్ప
నుటకు వనమున కేగెను. వాసుదేవుఁడు రుక్మిణితోఁగూడి ద్వారక
జేరెను.

వారుణిదేవి శివభక్తియుక్తయై యవతరించి బలునివివాహమాడిన
ని చెప్పియుంటిమి. బ్రహ్మాదత్తవరప్రభావమున బ్రత్త్రికావివాహ
మును గూర్చి ముచ్చటించుటకు రైవతుఁడు బ్రహ్మసదనమున కేగెను
కమలాసనుఁడు గానమును వినుచుండెను. గానపారవశ్యమున రైవ
తుఁడు మూర్ఛనొంది పడియుండ నేక యుగములు గడచెను. ఆగమన
కారణము నాలించి « ఎంతమూఢుఁడవయితివి. కాలము వ్యర్థమయ్యె;
శ్రీహరి కృష్ణరూపమున నిప్పుడు గోమంతమున నున్నాడు. అతని యగ్ర
జునకు నీపుత్త్రిక నొసఁగుము. ఈ పెండ్లికిఁడు తగినవాఁడు » అని బ్ర
హ్మయానతిచ్చెను. తనకంటెఁ బొడవయినకన్యను వివాహమాడుట
తగదని శాస్త్రమున్నది. హలాయుధము చే బలుఁడు రేవతి యొక్క
ప్రమాణమును సవరించెను.

ద్వారకావాసులెల్ల సుఖముగూడి మహానందమున నోలలాడు
చుండ నొక శుభదినమున కృష్ణుఁడు రుక్మిణిని విధ్యుక్తప్రకారముగ వి
వాహమాడెను. బ్రహ్మాదిదేవతలు ప్రశంసించిరి. వివాహమహోత్స
వసందర్శనార్థము దేవాంశసంభూతులగు పరపాలురు, పాండవులును
ద్వారకకు విచ్చేసిరి. శ్రీకృష్ణునివలన రుక్మిణియందు మన్మథుఁడు ప్ర
ద్యుమ్నుఁడయి యవతరించెను.

శంబరుఁడు ప్రసూతిదశమునందే కుమారుఁడు ద్వారకలో జనిం
చెనని నారదునివలన విని సూతికాగృహమునుండి ప్రద్యుమ్నుని
గొంపోయి సముద్రములోఁ బడవైచి చిదానందుఁడై పట్టణమునకుఁ బోయె.
కాలుని గ్రసించిన మత్స్యము జాలరులచే జిక్కి పట్టణములో నమ్మఁబడె

ను. మత్స్యమును భేదించిచూడ నద్దానిగర్భమున దేదీప్యమానుండగు శిశుబాలుఁడుండెను. దాశకులవల్ల భుఁడాబాలుని శంబరునకు నర్పించెను. ' నీకుమారునిగాఁ బెంచుము' అని శంబరుఁడు భార్యతోఁ జెప్పెను. ఈబాలుఁడె ప్రద్యుమ్నుఁడని శంబరునకుఁ దోఁచదాయె.

మన్మథుఁడనంగ రూపముఁ దాల్చి సనత్కుమారుని యందుఁ బ్రవేశించియుండెనని హరివంశమునఁ జెప్పఁబడియున్నది. ఏవురు వతులకై యాచించి ద్రౌపదినిఁ జూచి యుపహసించినకతన దైత్యునిచే దూషింపఁ బడియెదవని రతికి బ్రహ్మశాపమిచ్చెను. స్వస్వరూపమునుదాచి నిజయోగప్రభావమున రతీదేవి 'మాయాకల్పిత రూపముతో శంబరునింటఁ బతిరాకకై నిరీక్షించుచుండె. దివ్యరసాయములనొసఁగి బాలుని నాలుగేండ్లకే యువకునిఁగావించి, రతి, పతినిజూచి సిగ్గువడెను. ఇట్టి కుత్సితచేష్ట లేలఁబుట్టెనని బాలుఁడొక సమయమున రతి నడిగెను. జన్మవృత్తాంతమును విన్నవించి "శంబరుఁడు మాయలవాఁడు. వానినిజయించుటకు భార్గవరామ దైవతాక మంత్రములనుపదేశించెద. వాటినిఁ బఠింపుము. శంబరునిఁ బరిమార్చి ద్వారకకు నన్నుగొంపోవుము" అని రతిపలికెను. ప్రద్యుమ్నుఁడు శంబరుని నెదుర్కొనెను. శంబరుఁ డింద్రజాలవిద్యా ప్రభావమున నంబరవీధి కెగసి ప్రద్యుమ్నునిపై శిలావృష్టులఁ గురిపించెను. మంత్రబలముచేఁ బ్రద్యుమ్నుఁడు నంబరవీధి కేగసి శంబరునిఁ బట్టి నేలఁ గూర్చి హతముచేసెను. హరిసుతుఁడు భార్యతోఁగూడి యంబరమార్గమునఁగు శస్థలి ప్రవేశించెను. భార్యాసమేతుండయి ప్రద్యుమ్నుఁడు వచ్చుచున్నాడని నారదుఁడు రుక్మిణీకృష్ణుల కెఱింగించెను.

విష్ణుసేవాతత్పరుఁడగు సత్రాజిత్తున కాదిత్యాంతర్గత నారాయణుఁడనర్ఘ్యమాణిక్యమునొసఁగెను. విలాసార్థము శ్రీకృష్ణుఁడా మాణిక్యమునకై వ్యర్థముగ యాచించెను. ప్రసేనుఁడా మాణిక్యముఁ దాల్చి వనవిహారమునకేగి సింగముచే హతుఁడయ్యె. మణిలోభమున శ్రీకృష్ణుండే ప్రసేనునిఁ బరిమార్చి రత్నమునపహరించెనని రహస్య

మునసత్రాజిత్తు మిత్రవర్గముతోఁ బలికెను. అపవాదపరిహారమునకై వాసుదేవుఁడు యాదవులను వెంటఁదోడ్కొని ప్రసేనుఁడేగినత్రోవఁ బట్టి వనమున సింహసూదిత ప్రసేనకళేబరముఁ గనుఁగొనెను. సింగము భల్లూకముచే హతమయి పడియుండె. భల్లూకపదముద్రిత భూభాగములఁ బరికించి వాసుదేవుడు బిలాంతర్భాగముఁ జొచ్చెను. బిలపురోభాగమ్మున యాదవులు నిలిచిరి. పండ్రెండహోరాత్రములు శ్రీకృష్ణునకును జాంబవంతునకును ఘోరయుద్ధమాయెను. జాంబవంతునిపైఁ గృపజూపుటకు శౌరి రామరూపమునఁ బ్రత్యక్షమయ్యె. రత్నముతోఁగూడ పుత్రికను వాసుదేవునకు నర్పించి జాంబవంతుఁడు కృతకృత్యుఁడయ్యె. అంతకుమున్నె యాదవులు ద్వారకకు మరలిపోయిరి. స్యమంతము దెచ్చి కృష్ణుఁడు సత్రాజిత్తునకర్పించెను. సిగ్గుపడిన సత్రాజిత్తు మణితోఁగూడ భువనైకసుందరియగు సత్యభామ నర్పించెను. భూరూపరమాదేవి శ్రీహరిసేవార్థము సత్యభామయయి యవతరించెను. సాంబుఁడుదయించెను.

జనార్దన నామక విప్రుఁడు వాసుదేవుని సన్నిధికేతెంచి "ప్రారబ్ధవశమున రాక్షసపాలిత రాజ్యమునఁ గాపురముండి దూతభాషమునాశ్రయించి మీసన్నిధికి వచ్చితిని. పలుకుటకు నోరాడకున్నది" ని విన్నవించెను. కృష్ణుఁడు "దూతపైఁగినుకఁ బూనుట నరపాలకునకుఁదగదు. చెప్పుము" నిన విని విప్రుఁడు "సాల్వపుత్రులగు హంసడిచికులు జరాసంధునకు ముఖ్యశిష్యులు. శివవరమున మహోదరకుండధారులీవీరులకుఁ సంగరక్షకు లయియున్నారు. దేవపక్షాశ్రిత భూపాలురనెల్ల రాజసూయ వ్యాజమున నోడించుటకు మాగధుఁడు కంకణముఁ గట్టుకొని యున్నాడు. రాజసూయము వైష్ణవయాగము జరాసంధుఁడు శివాగమదీక్షాపరుఁడు, కేవలము విష్ణువిద్వేషి, నిన్నవమానించుటకుఁ దలఁచుచున్నాడు. అనర్ఘరత్నములను మౌక్తికములను దెచ్చి మా భూపాలునకుఁ గరమున నర్పించవలయునట" అని విన్నవించెను. కృష్ణుఁడు సాత్యకిని రావించి "ఈవిప్రవాక్యములు నాలించితివి

కదా! సాల్వుఁడు రాజసూయముఁ జేయునట. ఏనాఁటికిఁ గప్పము గట్టవలెనట, విప్రుని వెంట బుష్కరమున కేగి, చక్రాంకితకరముచేఁ గరము నర్పించుటకుఁ గృష్ణుఁడు వచ్చుచున్నాఁడని సాల్వశత్రులకుఁ జెప్పుము" నియానతిచ్చెను.

మూఁడువేల పరమహంసలతోఁ గూడివచ్చిన దూర్వాసుని హంసడిచికు లవమానించిరి. మునివరుఁడు ప్రకృతిచే నతికోపి. రుద్రవరమును సన్మానించుటకై శాపమ్ము బెట్టక ఊరకుండెనుఁ మునిబృందముతోఁ గలసి దూర్వాసుఁడు ద్వారకకు నేగెను. శ్రీకృష్ణుడు మునివరులకు వలయు పదార్థముల నర్పించెను. హంసడిచికులు దూర్వాసుని నవమానించిరనివిని శివద్రోహులతోఁ జెలిమిఁ జేయఁగా రాదని జరాసంధుఁడు తటస్థుఁడయియుండె.

యాగార్థము బ్రహ్మదత్తుఁడు పుత్త్రులతోఁ గలసి పుష్కర తీర్థము ప్రవేశించెను. యాగసంరక్షణార్థము శివానుచరులగు మహోదర కుండధారులును, హంసడిచికులకుఁ బ్రాణసఖుఁడగు విచక్ర నామక రాక్షసుఁడు నేతెంచిరి. దూర్వాసాది మునివర సమేతుఁడయి శ్రీకృష్ణుఁడు మూఁడక్షౌహిణీల సేనతోఁ బుష్కరము జేరెను. యాదవసేనలపై రాక్షసవీరులు శస్త్రాస్త్రవర్షములఁ గురిపించిరి. క్షణములో శ్రీకృష్ణుఁడు చక్రముచే విచక్రునిశిరము దునుమాడెను. రుద్రానుచరులు యాదవసేనలను మర్దించి మాయాబలమునఁ గృష్ణ భుజోపరిభాగముఁ జేరి, కర్ణచ్ఛేదముఁ గావించుటకుఁ దలఁచిరి. వాసుదేవ భుజప్రహారమునకు రుద్రానుచరులు కైలాసగతులయిరి. హిడింబనామక రాక్షసుని బలుఁడోడించి రణరంగమునుండి పాఱఁ దోలెను. కృష్ణానుజునిచే సాల్వుఁడును, సాత్యకిచే డిభికుఁడును పరాజితులైరి. నిశీథసమయమున హంసడిచికులు సేనలతో యమునా తటమునకుఁ బఱువెత్తిరి. ప్రాతఃకాలమునఁ గృష్ణుఁడు యమున కేగి శత్రుసేనల నడఁగించెను. అవార్య పరాక్రమ శాలురగు హంసడిచికులు వేసిన బాణములకు యాదవసేనలు చెదరిపోయెను. బ్రహ్మ

దత్తుఁ డపరిమిత బలశాలి; సాత్యకినిఁ గంఠదేశమునఁ గొట్టెను. సాత్యకి లబ్ధసంజ్ఞుఁడయి యర్ధచంద్రాకార బాణముతో బ్రహ్మదత్తుని నేలపైఁ బడఁగొట్టెను. కృష్ణుఁడు వైష్ణవాస్త్రముఁ బ్రయోగించెను. హంసుఁడు భీతినొంది యమునయందు డాగెను. శ్రీకృష్ణ పాదప్రహారమునకు హంసుఁడు పాతాళమునఁ బడియున్న సర్పముల వివరముఁ జొచ్చెను. వైవస్వత మన్వంతరమున నీదైత్యునకు మరణము ప్రాప్తించును. డిచికుఁడు యమునలోఁ బడ దేహము త్యజించెను. దూర్వాసాది మునివర సమేతుఁడయి కృష్ణుఁడు ద్వారక బ్రవేశించెను.

అధ్యాయము 18.

భీముఁ డర్జునునికంటెఁ నస్త్రవిద్యయందు సయ్యితము కోటి గుణములధికుఁడు. ఇతరదేవతాభ్యుప యాచనమేకాంత భక్తులకు ననుచితము. హరిపాదభక్తులు జ్ఞానభక్తి వైరాగ్యములఁ దక్క నన్యముం గాంక్షింపరు; పరిశుద్ధ భాగవతధర్మ నిరతులలో వృకోదరుఁ డగ్రేసరుఁడు; నాకీసుఖము నొసఁగుమని శ్రీహరినయినఁ బ్రార్థన సేయఁడు; భీముఁడు హుంకారములచే భిక్షుల నందుకొనెను; కలిలోనయిన నన్యదేవతలకు నమస్కారముగాని పూజగాని యొనర్పఁడు: నిరాయుధులతో నెన్నఁడు యుద్ధము సలుపఁడు: పరిత్యసమునకయిన శత్రువునకు వెన్నియఁడు; రణమందెన్నటికిఁ బగతునిచేఁ జిక్కువడఁడు; విద్యోపజీవన మనుచిత ధర్మమని యెఱిఁగి యడుగాడు లడిగిన ప్రశ్నలకు సమాధానములఁ బలుకక నూరకుండెను; స్వప్నమందైనను విష్ణుని కెగ్గుఁ జేయఁడు; అశ్వద్ధామ ప్రయోగించిన దివ్యాస్త్రమును వాసుదేవుని యాజ్ఞచొప్పున భీముఁడు వారించెను; భీముని సర్వజ్ఞత్వము జగత్ప్రఖ్యాతము గావింపుటకు నలంబుసునితో నస్త్రయుద్ధము సలుపుమని వాసుదేవుఁ డానతిచ్చెను; గురుజనమునకును, బంధుగులకును, మిత్రులకును, నమస్కారములఁ జేయవలయును, తత్తద్హృదయాంతర్గత విష్ణునకు నమస్కారములఁ జేయుచుంటిననిఁ

భీముఁడు తలఁచుచుండెను; కేవల భగవత్తోషణార్థము భీముఁడస్త్రాభిమాన దేవతుల నారాధించెను; ద్రౌపదీ వస్త్రాపహరణ సమయమందయిన ధార్తరాష్ట్రులను శపింపక యూఱకుండెను; బలభద్రాదులు భాగవతధర్మ నిరతులయ్యుఁ గొన్నిసమయములందుఁ గృష్ణుని నిందించిరి. శ్యమంతకము కొఱకు బలుఁడు కృష్ణునితో విరోధము పెట్టుకొనెను. వాసుదేవునినవమానించి ఫల్గుణుఁడు విప్రశిశు రక్షణముకొఱకు వ్యర్థముగాఁ బ్రతిజ్ఞఁబట్టెను. పార్థునకు సుభద్రనొసఁగుటకు శ్రీకృష్ణుఁడు తలఁచెనని బలభద్రాదు లెఱిఁగియు ననేక విఘ్నములఁ జేయఁబూనుకొనిరి. ఒకతఱి సాత్యకి పార్థునిపక్షముఁ జేరి కృష్ణునితోఁ గయ్యముపెట్టుకొనెను. జరాసంధవధకుఁ గృష్ణుఁడసమర్థుఁడని ధర్మజుఁ డజ్ఞతవలనఁ దలంచెను. వాసుదేవుని మాహత్మ్యమును గుర్తెఱుఁగకఁ గౌరవసభకుఁ బోవలదని విదురుఁడు నుడివెను. శ్రీకృష్ణునివలనఁ గరమును గ్రహించుటకు నకులుఁడు ప్రయత్నించెను. సహదేవుఁడు నిష్కారణము కృష్ణునినవమానించి కులమునకుఁ జేటుఁదెచ్చెను. దేవకీ వసుదేవులు కృష్ణుని మనుజబాలకునిగాఁ నెంచిరి. భీష్ముఁడు భార్గవునితోఁ బోరువెట్టుకొనెను. ద్రోణ కర్ణ కృపాశ్వత్థామలు కృష్ణవధకై యాలోచనలఁ జేయుచుండిరి. శివాది దేవతలు కృష్ణునితో యుద్ధముజేసిరి. ఋషి మనుష్య గంధర్వాదులనుగూర్చి చెప్పనేల? లక్ష్మీ సరస్వతులుకూడ పరిశుద్ధభాగవత ధర్మ నిరతలు. వీరిద్దఱును వాయుదేవుఁడును, పరశుక్లత్రయమని చెప్పఁబడుదురు, సరస్వతియను పదముచే బ్రహ్మయు, వాయుదేవుఁడను పదముచే భారతి యనుగ్రహింపఁ బడవలయును. ఈవిశేషార్థములు పురాణములందున్నవి.

అస్త్రవిద్యాపరీక్షకై ద్రోణుఁడుసభఁగావించెను. ఉన్నతాసనములపై రాజాధిరాజులొకప్రక్కఁగూర్చుండిరి. స్త్రీలకుఁబ్రత్యేకము మంచెలునిర్మింపఁబడెను. రాకొమరులు గురుజనమునకు నమస్కరించి స్వస్వపాండిత్యముఁబ్రదర్శించిరి. అశ్వత్థామని ప్రజ్ఞావిశేషము

నకు సభాసదులు విస్మయమునొందిరి. పార్థుఁడు ధనుర్వేత్తలలో నగ్రగణ్యుఁడని మెప్పుగాంచెను. కర్ణుఁడెందఱినిమించియుండెను. నిజసుతుని పాండిత్యమునకుఁ గుంతి మనమున సంతసించెను. ఓర్వఁజాలక ఫల్గుణుఁడు కర్ణునిపైఁ గదనమునకుఁ గాలుఁద్రవ్వెను. 'సూతునకు రథనియమనము విహితకృత్యము; క్షత్రియునితోఁ గదనము సలుపుట కధికారలేదు. అక్షత్రసంస్కారయుతుఁడగుటవలనఁ గర్ణుఁడు క్షత్రియులలోఁ బరిగణింపఁబడఁడే'ని భీముఁడు కర్ణునాక్షేపించి "యుద్ధమునకుఁబోవలద"ని పార్థుని వారించెను. సుయోధనుఁడు కర్ణునిఁదోడ్కొనిపోయెను.

ధృతరాష్ట్రుఁడు పుత్రానుకూలవర్తనుఁడు. అంగరాజ్యమునకుఁ గర్ణుఁడు పట్టాభిషిక్తుఁడయి విప్రులకుఁ గనక వృష్టులఁ గురిపించి దానకర్ణుఁడని వన్నెకెక్కె.

ఒకసమయమున దుర్యోధనుఁడు, శిక్షాసందర్శనవ్యాజమున భీమునితోఁ గదాయుద్ధము సలిపెను. సమయము కాదని ద్రోణాశ్వత్థాములు మదిఁదలఁచి, భీమదుర్యోధనులు సములేయని యుచ్చైస్స్వరములతో సభాస్థలియందుఁ బలికిరి.

ద్రోణకర్ణ సుయోధనాదులను వెంటఁదోడ్కొని పాండుపుత్రులు పాంచాలనగరముపై దండెత్తిపోయిరి. భావిగతులఁ బరికింపక గర్వాదులతోఁ గూడి సుయోధనుఁడతిరయమున ద్రుపదుని యంతిపురముఁ జొచ్చెను. మున్నెన్నఁడును ప్రహారములనెఱుఁగని రాకామరులం బట్టి స్త్రీబాలవృద్ధులు ముసలములతో గట్టిగా మర్దించిరి. సూర్యదత్తవరమహాత్మ్యమునఁ బాంచాలనగరముఁ జుట్టియోజనపర్యంతము వ్యాపించి యుండుప్రదేశములో పలద్రుపదుని జయించుట కెవ్వానికిని సామర్థ్యములేదు. పరాజితులయిన రాజపుత్రులను వెంటనంటి ద్రుపదుఁడు సేనలతో వచ్చుచుండెను. రాజపుత్రులు భీతులయి పార్థా! పార్థాయని కేకలిడుచు వచ్చి ప్రాణములను దక్కించుకొనిరి. కోలాహలముఁ జూచి భీముఁడాత్తశరాసనుఁడయి యనుజులతోఁ గూడి

పథము త్రొక్కెను. ద్రోణదుర్యోధనాదులోక ప్రదేశమునస్థానములుగా నుండి యుద్ధగతులఁ బరీక్షించుచుండిరి. దుర్పదరాజునకు పుత్త్రిలు కలరు. ధార్తరాష్ట్రులు మానవకన్యకాగర్భసంభూతులయి విశ్వావసుపరాశరులగు గంధర్వులు యథామనుష్యత్వమానుషులయి పుట్టిరి. సూర్యాంశచేఁ బుట్టిన చిత్రసేనాఖ్యగంధర్వుఁడు సత్యజిత్తుఁడయ్యె. అతఁడతిరథుఁడు. రక్షోదానవుఁడగు శిఖండి నాల్గవవాడు, త్వష్టప్రజాపతియొక్క యంశచేఁ బుట్టిన చిత్రాఖ్యగంధర్వుఁడు జనమేజయునామముచేఁ బ్రసిద్ధికెక్కెను. ప్రథమద్వితీయ పుత్త్రిలు దుర్పదునికి సంగరక్షకులు. సత్యజిత్తు వృష్టభాగమునను, శిఖండి పురోభాగమున నుండిరి. శిఖండికురుపాండవులపై బాణవృష్టులఁ గురిపించెను. యుద్ధములో భీముఁడు శత్త్రుసేనలనోడించెను. పుత్త్రిలతోఁ గలసి ద్రుపదుఁడు విరథుఁడయి, నిరాయుధుండయి భీమునిహస్తమునఁ జిక్కిపడెను పార్థకృతప్రతిజ్ఞాపాలనార్థము ద్రుపదునిఁ బట్టి గురువరునకర్పించుమని భీముఁడానతిచ్చెను. ద్రోణుడు "ఓహో పాంచాలిభూపతివలె మున్నాడవు. నను మఱచితివా? ఇప్పుడేమన నిరుపేదలతో మైత్త్రి తగునని తలఁచెదవా? ప్రతిజ్ఞాభంగము పరపాలకునకు గర్హితధర్మము. అప్పుడు ధారవోసిన యర్ధరాజ్యమును పఖ్యభావమునఁ గైకొనుటకు నిన్నిటకు రావించితిని. గంగకుదక్షిణమునున్నందు రాజ్యమును నీవేలుకొనుము. ఉత్తరభాగమున 'కేనుప్రభుఁడనయి యుండెదనముల కైమైత్త్రి చెల్లియుండునని 'నీవు పలికితివ' ని నుడువుచు ద్రుపదుని బంధనమువలన విముక్తునిఁ గావించెను.

బ్రాహ్మణహానికి వెరచి ద్రోణుఁడు ధనస్సుఁ బట్టి యుద్ధము సేయనొల్లకుండెను. భీమునివలనఁ దమకు ముప్పు కలుగునని ధార్తరాష్ట్రులు భీతులయి ద్రోణసహాయము నపేక్షించిరి. పరశురామశిష్యుడయ్యు విష్ణువిరోధులక్షణమున నేలవర్తించెనో యనుశంకఁ జేయువలదు విష్ణుదేవుని యాజ్ఞప్రకారము విప్రోత్తముఁడు క్షాత్త్రవృత్తి నవలంబించెనని ప్రమాణవాక్యములున్నవి. మఱియుఁ బాండవపక్షమున నున్న

దేవాంశసంభూతులను తత్సంతానముల నంతమొందించుటకై ధార్త
రాష్ట్రపక్షాశ్రితుఁడవయి మనుమని. శ్రీకృష్ణుఁడు ద్రోణుని కానతి
చ్చెననియు సమాధానము చెప్పఁబడెను.

లజ్జావనత ముఖుండయి ద్రుపదుఁడిలుఁ జేరి యాజోపయాజుల
ను రావించి, పుత్రకామేష్టిఁ జేయుటకుఁ బ్రారంభించెను. అతి
గర్వమున. రాజభార్య కొంతతడవు చేసెను. సంతానార్థము
భార్యచేఁ బ్రాశ్యంబగు హవిస్సును యాజోపయాజులు విష్ణుదేవతా
కమంత్రముచే నగ్నికుండమునందు హోమముచేసిరి. దీప్తాంగార
నిభుండును, కిరీట కుండలాద్యనేకాలంకార భూషితుండును, ఖడ్గా
ద్యనేక దివ్యాయుధ హస్తుండునగు దివ్యబాలుఁడొకఁడు సూర్యవర్ణా
భ రథము నెక్కి బయలువెడలెను. ఈ బాలునకు ధృష్టద్యుమ్నుఁడని
పేరు పెట్టిరి. వేదీమధ్యమునుండి సాక్షాద్భారతియు బయలువెడలెను.

ఉషయు, పార్వతియు, శచియు, శ్యామలయు స్వస్వభర్త
లతోఁగూడి బ్రహ్మపురోభాగమున శృంగారచేష్టలఁ బ్రదర్శించిన
తప్పునకై "మానుషయోనియందుఁబుట్టి మనుష్యులతోఁగలసియుండుఁ
డ"ని యముఁడు శాపము బెట్టెను. వేఱుగతిఁ గానక శచ్యాదులు
భారతికడకేగి "శాపనిమిత్తము నమానుషజన్మ సిద్ధమయియున్నది.
మఱియు నన్యపురుష సంయోగము విధించబడెను. నీచులతోఁ
బొందునలువుట, పాపమునకు హేతువగును. విశేష సమయము
లందుత్తములను గలియుటవలనఁ బాపమంటదు. జీవకోటిలో
వాయుదేవుఁ డుత్తముఁడు వానినిదక్క నన్యులను స్పృశించము.
అబ్జయోని కుపితుఁడయి మమ్ము శపించెను. నాల్గుజన్మములం
దేకదేహమున నీతోఁగూడి వసించుటకు మాకు సెలవొసఁగుము.
ఏజన్మమునందయిన నీవు వాయుదేవుని నాశ్రయించి యుండుటకు
శ్రీహరి నిర్ణయించియున్నాఁడు పశ్చాత్తాపులకుఁ బ్రాయశ్చిత్తము
శాస్త్రముచే విధింపఁబడియున్నది. రక్షింపుమ"ని వేఁడుకొనుచు
బహుకాలపర్యంతము శుశ్రూషల నలుపుచుండిరి. "ఉషవాగీమణుల

ఈ గర్వమంతయు నశించినది, సత్యముఁ బలికి పాపముల నొప్పఁ గొనుచున్నారు. కరుణించెద" నని భారతి తలఁచెను.

భారతి శచ్యాదులతోఁ గూడి విప్రకన్యాదేహము దాల్చెను. శచ్యాదులు రుద్రునిఁ గూర్చి తపమాచరించిరి. సమానకర్మాచరణసిద్ధికై భారతియు, రుద్రాంతర్గత నారాయణునిగూర్చి తప మొనర్చెను. 'సర్వదా నీ పతితోఁగూడి యుండెదవ'ని శ్రీహరి భారతికి వరమిచ్చెను. మానుషజన్మయందు సంతతము స్వస్వభర్తృ సంయోగము ప్రాప్తించునటుల శివుఁడు శచ్యాదులకు వరము లొసఁగెను. అంతట విప్రకన్యాదేహ ముద్యజించి శచ్యాదులు నలునకుఁ బుత్రికయయి జనించి ఇంద్రసేనయను నామముచేఁ బ్రసిద్ధిగాంచిరి. బ్రహ్మదేవుఁడు నిజపుత్రిక (శతరూప) తోఁ బోయెనని మునివరులవలనఁ బ్రస్తావవశమున విని, ముద్గలుఁడు బ్రహ్మనాక్షేపించెను. కమలజుఁడు కుపితుఁడయి మునివరుని తపోమహిమ నపహరించుటకై 'భారత్యాదులతోఁ బ్రవర్తింపుము' ని శాపముఁ బెట్టెను. ముద్గలుఁడు పశ్చాత్తప్తుండయి బ్రహ్మకు నమస్కరించెను. 'త్వచ్ఛరీరవర్తియగు వాయుదేవుఁడు భారతితోఁగూడియున్న సమయమున నీవు మూర్ఛాగతుఁడవయి యుండెదవు భారతితో సంపర్కమేమియు నుండదు నీకధోలోకములు కలుగవ'ని బ్రహ్మ మునిపై దయఁజూపెను. శాపకారణమున ముద్గలుఁడు గృహస్థుఁడాయెను. ఇతనియందు వాయుదేవుఁడు ప్రవేశించియుండెను. కొంతకాలము చనినవెనుక వాయుదేవుఁడు ముద్గలుని లబ్ధసంజ్ఞునిఁ గావించెను. అంతట మునివరుఁ డింద్రసేనను విడిచి వనమునకేగెను. పోషితభర్తృకయగు నింద్రసేన తపోనిష్ఠనుండెను. భారతియు కర్మైక్యసిద్ధికై యథాపూర్వము రుద్రాంతర్గత నారాయణునిగూర్చి తప మొనర్చెను. రుద్రుఁడును, తదంతర్యామియగు నారాయణుఁడును ప్రత్యక్షమయిరి. ఉమాదు లేక దేహము నాశ్రయించియుండినను, స్వస్వభర్తృప్రాప్తికై వేర్వేఱుగాఁ బ్రార్థించిరి. అజ్ఞతవలనఁ బ్రార్థనావాక్యము లయిదు వేర్వేఱుగాఁ జె

ప్పఁబడెను. శ్రీహరి భారతికి వాయుదేవునికి బలిగా నిచ్చెను. శ
మాదులకు నన్యస్వభర్తలను శివుఁడొసఁగెను. ఒక్కతెకు నేవురుపతు
లగుదురని యజ్ఞానమువలన నుమాదులునలుగురు దుఃఖించుచుండిరి.
ఇంద్రుఁడు ప్రత్యక్షమయి ఎందుకేడ్చెదరని యడిగెను. ఇంద్రసేన
'ఆవటుఁడు నాకేవురుపతులఁ గల్పించెన' ని విన్నవించెను. ప్రా
ర్థనాప్రకార మొసఁగితినని వటుఁడుపలికెను. ఈతఁడు శంకరుఁడన్న
శక్రుఁడెఱుఁగక మత్స్యాలిత రాష్ట్రమునఁ దపోనిష్ఠనున్న యువతీమ
ణిని నిష్కారణ మేలశపించితివని వటు నడిగెను. శంకరుఁడు 'ని
ష్కారణముననునిందించితివి. నీవుమనుష్యుఁడవయిపుట్టి ఈయువతి
కిఁబతివయ్యెదవు. నిన్నీ పెవరించును. నన్నెదుర్కొనిన దేవతులగతి
యేమాయెనోచూడుము. పర్వతాధఃప్రదేశమునఁ బడియున్నార'
ని పలికెను. ఇంద్రుఁడు పర్వతమునెత్తిపరికించెను. పూర్వేంద్రుఁడు
వాయుదేవుఁడు, యముఁడు నాసత్యులచొప్పుఁగూర్చుండి అవతా
రార్థము రహస్యమున నాలోచనలఁజేయుచుండిరి. ఇంద్రుఁడంతట
శ్రీహరికడకేగి యాతనియాజ్ఞఁగైకొని పుడమియం దుదయించెను.
బ్రహ్మవిచ్చేసి 'శంకరా! నీవెంతయుబద్ధమాడితివి. పోవ్త్రమాప
రాధము సైరింపఁబడదు. మారుతాదులు నిన్నుఁదిరస్కరించిన కత
మునఁ బర్వతాధఃప్రదేశమునఁ బడియుండిరనిపలికితివి. ఈతప్పునకు
నీవుపుడమిపైఁబుట్టి శక్రునివలనఁ బరాభూతుఁడ వయ్యెదవు. శాప
పీడితులయిన యువతుల ననుగ్రహించుటనీకుఁ దగునా? ఈతప్పున
కు వేఱొకశాపముఁ బెట్టెద; ఆవతారసమయమున నీకు భార్యతోఁ
బొందమరియుండదు. కొంతకాలమునకు భారతీదేహమునుండ నీ
భార్య బయలువెడలి నీలోకమునకు మరలివచ్చి నినుఁగూడి సుఖిం
చును. నీవ్వరములకు మృషాత్వముఁ గల్పించితిని. శచ్యాదులు భా
రతితోఁగూడి ద్రౌపదియందుపుట్టెదరు. వాయ్వాదులుమాత్రము భా
రిశారిసతులతోఁగూడియుండెదరు. వ్యవహారసిద్ధికై పార్వతియు
భారతితోఁ గలసియుండును దేవకార్యార్థము మారుతాదులు నర

రూపములతో నావిర్భవించెదర'ని నుడివెను. శివుఁడే యశ్వత్థామయయి వెలసెను. ఈయర్థములన్నియు భారతమందుఁ బురాణములందుఁ జెప్పఁబడియున్నవి.

ఎఱిఁగియుండియు, ద్రోణుఁడు ధృష్టద్యుమ్నునకు సమస్తవిద్యలనుపదేశించెను. పాండవులకు శ్రీకృష్ణసంశ్రయము కలదని భీమార్జునులకు భయపడి ధృతరాష్ట్రుఁడు ధర్మజుని యౌవరాజ్యమందునిచెను. భీమార్జునులు దిగ్విజయములనంది సమస్తరాజులచే ధృతరాష్ట్రునకుఁ గప్పములఁగట్టించిరి

అధ్యాయము 1.

పాండవులు ధర్మమార్గమున వర్తిలుచుండిరి. 'రైవమునయి గురుఁడునయు' యనెడు నిరుపమానదుర్నీతిపథమునాశ్రయించి దుర్యోధనాదులు వ్యవహారము నలుపుచుండిరి. శకునికిఁ బ్రధానశిష్యుఁడగు కళింగనామకవిప్రుఁడు శకునికిఁ బ్రధానోపాధ్యాయుఁడు శిష్యుఁనిపంపునవిప్రుఁడు దుర్యోధనునికడకేగి 'ప్రయోజనము కొఱకు గురుదేవతారాధనలు సలుపుచుండుము. ప్రయోజనసద్భావదశయందుమాత్రము నిషిద్ధకర్మపరిత్యాగ ముచితమయి యుండును. జగద్వంచనార్థము ధర్మకార్యములఁ జేయుము. మృషావాక్యములఁ బలికి ఒరులకు సంతోషముఁ గలుగఁజేయుము. రాజనీతియందు శకుని యారితేరినవాఁడు వానిని విడువకుమని యుపదేశించెను.

భీమపార్థుల దిగ్విజయము నోర్వలేక సుయోధనుఁడు తండ్రియొద్దఁజేరి, "తాతా! నీవు జ్యేష్ఠుఁడవు. నీకు నూర్గురు పుత్త్రులు కలరు. నేను జ్యేష్ఠుఁడను, యౌవరాజ్యమునకుఁ దగియున్నాను నీకనుజుఁడయిన పాండుభూపాలుని భార్యలందన్యులవలన నుదయించిన ధర్మజుని యౌవరాజ్యమం దునిచితివి. పేరుధర్మజుఁడుకాని, యాతఁడు పయోముఖ విషకుంభమువంటివాఁడు. నిన్నుఁ జంపిరాజ్యము నధిష్ఠించును. కుంతీసుతులకు దాసులమయి దేహయాత్ర గడుపవలయుంభావితుఁడవగు నీకేమి యపకీర్తి కలుగునోయని చింతించుచు

న్నాను. ఈయపకీర్తికంటె నాకు మరణము మేల ” ని పొల్లవంబలికెను. ధృతరాష్ట్రుఁడు “ సుయోధనా! ఏలనీబుద్ధి తుదకిటులఁ బరిణమించెను? సహజవీరులును, గుణోత్తములునగు బాంధవులయెడల నెవ్వనికిఁ బ్రీతియుండదు? నిజబాహుబలమువలన భీమపార్థులు నిఖిలభూపాలురను నాకు దాసులుగాఁ జేసిరి. పాండవులు నీకంటె నధికమేమనుభవించుచున్నారు? ఓరిమిఁగలిగియుంటివేని నీకును,నీకులమునకును సేమమగును. బలవంతులతో విరోధముఁ గలలోనయినఁ దలఁపకుము ”ని బోధించెను.

రహస్యముగాఁ జేయబడిన యుపదేశములను మఱువకుమని శకుని కనుసైగలఁ జేయుచుండె. సౌబల మతమునెఱిఁగి సుయోధనుఁడు “ తాతా! నాప్రార్థనను విననొల్లకుంటివేని వైరము పోనకుట నిక్కము. అందఱుకలసి యొక్కచోట నుండుటవలన ననర్థములుపుట్టును. సంకటములను వారించుటకుఁ బ్రయత్నించుట మేలు, ఎటులయినఁ బాండవులతోఁబొత్తు శశవిషాణమువంటిది. భీమార్జునులు నాపైఁబగఁబట్టిరని యెఱుఁగవు. పగతునిచేఁ జచ్చుటకంటె నాత్మహత్యమేలు. పాండవులను నాగపురమునుండి పాఱఁదోలకుంటివేని నేను నాయనుజులు నేకకాలమునఁ బ్రాణములఁ గోల్పోయెదము. నీకు మేము బఱువయితిమి. పుత్త్రులఁ బరిమార్చి తమ్ముని కొమరులకు రాజ్యము ధారవోసితివని లోకమాచంద్రతారకముగా నిన్నుఁ గొనియాడును. రాజ్యముపైఁ గాంక్షచే నేనిటకురాలేదు. నీమతముఁ దెలిసికొనుటకు వచ్చితిని. చాలుఁజాల ” నెను.

పుత్త్రస్నేహబద్ధుఁడయి ధృతరాష్ట్రుఁడు ‘సుయోధనా! నీపలుకులుసత్యములే, లోకాపవాదభీరుండనయితిని, ఏయుపాయముచేఁ బాండవుల నిలువెడలఁ గొట్టవలయునో తోచకున్నది. సౌబలునిఁ గనుఁగొనుము ’’ని చెప్పెను. సుయోధనుఁడు సంతసించి ‘ద్రవ్యదానాద్యనేకమార్గోపాయములఁబన్ని గురుపుత్త్రుని మద్వశమున నిలిపితిని. భీష్మద్రోణకృపులు మనపక్షముననున్నారు. దానమానము

లుచే సైనికగణములున్నియు నాయధీనములైయున్నవి. అస్త్రవిద్యాపారంగతుఁడగు కర్ణుఁడు మద్భుజాశ్రితుఁడు పార్థవధకీలుఁడు నమర్థుఁడు. దూర్వాసదత్తమంత్రబలమునఁ బవనజానిఁ బరిమార్చెద. మంత్రములనంతవీర్యదాయకములు; జలాగ్నిస్తంభనాది సమస్తశక్తిదాయకములు; వృష్ట్యాదిసమస్తాభీష్టదాయకములు. పాండవులయెడలనీకు నిర్వ్యాజస్నేహభావముండెనేని కర్యమునకుఁ బనిలేదు. వారణావతంబునఁ బాండవులు రాజ్యముఁ బాలించెదరు. నీసేవఁ జేయుచు నిచ్చోటనుండెద. నీపుత్త్రులకుఁ గూడఁ గొంతపాలనాధికారము నొసంగితివేని, నీకు శాశ్వతకీర్తియబ్బును. విదురుఁడు సర్వదా పాండవపక్షపాతి; పౌరులను, జానపదులను సేవలను బాండవపక్షమునకుఁ ద్రిప్పుచున్నాఁడు, అతనినిచ్చోటనిలుపుము. వారణావతంబున జయంతనామక విష్ణునకు వార్షికోత్సవము జరుగును. పాండవులు విష్ణుభక్తులు. నీవానతిచ్చితివేని యుత్సవసందర్శనార్థము సంతోషమున నేగదర' ని యుపాయముఁ జెప్పెను.

ధృతరాష్ట్రుఁడు ధర్మనందనుని రావించి ‘యువరాజవయితివి. వార్షికోత్సవసందర్శనార్థమ నేకరాజాధిరాజులు వారణావతమునకే తేంచెదరు. అనుజులతోఁ గూడి చనుమ’ ని యానతిచ్చెను. ధృతరాష్ట్రుని దుష్టవర్తనము నెఱిఁగియు, నీతికిఁ గట్టువడి, ‘మాఱుఁ బలుకకఁ గుంతిందోడ్కొని పాండవులేవురు వారణావతమునకేగిరి. దిగ్విజయముగాంచి సంపాదించిన ద్రవ్యమంతయు ధృతరాష్ట్రున కర్పింపఁబడెను నాయొద్ద ధనమేమియును లేదు; దానత్వము క్షత్రియునకు గర్హితము. భైక్ష్యవృత్తిచేఁ గాలముఁ గడుపనగున’ ని ధర్మజుఁడు మదిఁదలఁచె. భీముఁడు “ధర్మనందనా! స్వవిహిత వృత్తిత్యాగము పాపమునకు మూలము. ఇలు వెడలఁగొట్టుటకు ధృతరాష్ట్రుఁ డెవ్వఁడు? ధార్తరాష్ట్రులెవ్వరు? క్షత్రియునకు యుద్ధము విహితకృత్యము” నని సూచించెను “యుద్ధమునకిది సమయము కాదు. సంభావితులు యశోహానికి వెఱచి శాంతభావము నాశ్రయించెదరు.

గురుజనముతో వైరము తగదు" అని ధర్మరాజు పలికెను. భీమునకే దోష మంటకుండునటులఁ గృష్ణుఁడాతనిని ధర్మజునకుఁ దమ్మునిగా వుట్టించెను.

విషహుతాశనాది ప్రయోగములచేఁ గీడుఁజేయుటకు ధార్తరాష్ట్రులు తలఁచుచుండిరని విదురుఁడు పాండవులకు గుహ్యభాషతోఁ దెలిపెను. కాంచనరత్నగుంఫంబయిన లాక్షాగృహమును నిర్మించి గంగానదీమార్గమున ధార్తరాష్ట్రులు వారణావతమునకుఁ బంపిరి. ప్రహస్తుఁడు, పురోచనసుతుఁడయిపుట్టెను. ఈతఁడు సుయోధనునకు మంత్రి. పాండవులను లాక్షాగృహ ప్రవిష్టులఁగావించి చంపుటకుఁ బురోచనుఁడు వారణావతమునకేతెంచి 'దేవా! నీవు ధర్మవర్తనుఁడవు. ఏను వయోగతుఁడను. దేహములశాశ్వతములు, ఐశ్వర్యములు నశ్వరములు, సుయోధనునకు మంత్రినయి మహాపాపముమూటఁగట్టుకొంటిని. నిను సేవించినవానికి నిహపరములు కలవు. వాసయోగ్యంబయిన దివ్యగృహమును పాయనముగాఁ దెచ్చితిన' ని విన్నవించెను. ధర్మరాజు 'పురోచనా! నిన్ను నేనెఱుఁగనా? దుర్యోధనునితో నాకు వైరమేమియు లేదు. అతఁడు నాకుఁ బరమాప్తుఁడు, ఖడ్గవాది దుష్టశిక్షణము రాజునకు విహితము. భూనాయకుని నిందింపకుము. రాజద్రోహులకుఁ గతులు లేవు. మంత్రులతోఁ జేయఁదగిన కార్యములిచ్చోట నేమియును లేవు. బహుప్రయాసమునకోర్చి మాకొఱకుఁ దెచ్చినగృహమందుఁ గొంతకాలము నీతోఁ గలసియుండుట మా పుణ్యఫలమని తలఁచెద' నని పలికెను.

నీతిబలమున విదురునకు సర్వము విదితమగుచుండెను. పాండవులు తప్పించుకొనిపోవుటకు జతుగృహమునకు గూఢమార్గమును నిర్మించుమని విదురుఁడు ఖనకునకు నానతిచ్చెను. పురోచనవధకై భీముఁడును, భీమవధకై పురోచనుఁడును సమయముకొఱకు నిరీక్షించుచు నాలుగునెలలు జతుగృహమునవసించిరి. పురోచనునిసోదరి కేవురుపుత్త్రులుండిరి. అనుజునిఁజూచుట కాపెపుత్త్రులనుదోడ్కొని వారణావ

తమునకే తెంచెను. అందఱు సుప్తింగతులయియున్న సమయమున భీముఁడు తల్లిని ధర్మజాదులను నిజస్కంధములనిడికొని, గూఢ బిల మార్గమున బయలువెడలి జతుగృహమున కగ్నిఁబెట్టెను: పురోచనుఁడు, వానియొక్కయు, నాపెపుత్త్రులు నొక్కనిముసములో దగ్ధమయిరి. కుంతియు ధర్మార్జుననకులసహదేవులును భీతినొందిరి; అ భయంకరుఁడగు వాయుసూనుఁడు 'దుర్యోధనాదులను ఘాతముజేసి మిమ్ముఁ గాపాడెదన'సి ధైర్యముఁజెప్పెను. విదురుఁడర్పించిన నావపైనెక్కి గంగఁదాటి పాండవులారాత్రి వారణావతమున కిఱువది నాల్గుయోజనముల దూరముననున్న హిడింబాసురుని వనమునకేగిరి.

ప్రభాతసమయమునఁ బౌరులు జతుగృహమునందుఁ బాండవులు దగ్ధమయిరని ధృతరాష్ట్రునకు విన్నవించిరి. సుయోధనాదులు దొంగయేడ్పులనేడ్చిరి. వనమందు ధర్మజులు దాహపీడితులయి పడియుండిరి. భీముఁడు నిజోత్తరీయమునఁ బద్మపత్రములం దుదకములఁబూరించి తెచ్చెను. వనమందుఁజరించుచున్న నరునిఁ బట్టి తెమ్మని హిడింబాసురుఁడు హిడింబినిఁబుత్తెంచెను. హిడింబి పూర్వమింద్రుని పొత్రిల ద్వితీయశచియయియుండి శచితోఁగయ్యముబెట్టుకొనిన కతన రాక్షసయోనియందుఁ బుట్టెను. శాపావసానసమయమున భారతి హిడింబియందావేశించియుండెను. రక్కసి దివ్యస్త్రీరూపము దాల్చి కామమోహితయయి భీమునిశరణుఁజొచ్చెను. 'నాకగ్రజుఁడు కలఁడు; అతఁడవివాహితుఁడు పొమ్మ'ని భీముఁడు పలికెను. పూర్వజన్మజ్ఞానబలమున హిడింబి 'వ్యాసుఁడువిచ్చేసి నన్నునీకర్పించున'ని చెప్పి యగ్రజునికడకేగెను. రాక్షసుఁడు కుపితుఁడయి చెల్లియలను మరలఁబుత్తెంచెను. హిడింబుని హతముగావించి భీముని గలయుటకు మనసుపుట్టి హిడింబి భీమునిపాదములపైఁబడెను. తడవాయెనని హిడింబాసురుఁడు వెడలివచ్చెను. భీముఁడు ముష్టియుద్ధములో రాక్షసునిహతముజేసెను. రక్కసి సిగ్గువిడిచి కుంతిపాదములకు మ్రొక్కెను. వ్యాసుఁడువిచ్చేసి భీమునకు శలవొసఁగెను.

అంతట హిడింబి, నిజస్కంధమున భీముని నిడికొని గంధమాదనవనముల కేగెను. సద్యస్కాలమున ఘటోత్కచుఁడు బయలు వెడలెను.

వ్యాసుఁడు విచ్చేసి పాండవుల నేకచక్రపురమునకుఁ దోడ్కొని పోయి, బ్రాహ్మణగృహమునఁ గాపురము పెట్టెను. హుంకారముల చే భీముఁడు భిక్షల నందుకొనెను. ధర్మరాజు 'చారుల మార్గముల మేయములు. నీకృత్యముల నాకారమును బరికించి చారు లేమి యూహించెదరో తెలియకున్నది. అట్టి హాసములఁ జేయక నింటఁ గూరుచుండుమ' ని భీముని వేడుకొనెను. ఆయాచనము క్షాత్రధర్మమగుట వలన ధర్మజాదులు మౌనవ్రతము నాశ్రయించి భిక్షాటనముఁ జేయసాగిరి.

పాండవులకు వసతి నిచ్చిన విప్రుఁడు దారాపుత్రికలతోఁ గలసి యేడ్చుచుండె. శోకకారణముఁ గనుఁగొనుమని భీముఁడు కుంతినిఁ బుత్తెంచెను. విప్రుఁడు భార్య యొద్దఁ జేరి 'బకునకు బలి నర్పించుటకు నేడు మనపాలఁ బడెను. స్థలాంతరమున కేగుట పరంబని ఎంత బోధించినను లెక్క సేయకుంటివి. నా దేహమును రాక్షసునకర్పించెద. అజుఁడటుల నా నొసటను లిఖించెను' అని భార్యతోఁ బలుకుచుండెను. విప్రభార్య 'పతికొఱకు దేహము నర్పించితినేని నాకును త్తమలోకము లబ్బును. పతి లేని యాఁడుదాని దేహము కాల్పనా? ఈ పసికూనలను బోషించుటకు నావలన నేమగు' నని చెప్పెను. విప్రకన్య 'నేనాఁడుజన్మము నెత్తితిని. కన్య పరుల సొమ్ము; తలిదండ్రుల కొఱకు నా ప్రాణముల నర్పించి ఋణము దీర్చుకొని యెద' నని సాహసమున నుడివెను. విప్రభార్య 'కన్యవలన నుభయకులములు తరించును. కన్యను విడుచుట ధర్మము కాద' ని తలఁచెను. క్షణములో రక్కసునిఁ బరిమార్చి వచ్చెదనని విప్రబాలుఁడు పల్కుచుండెను. కుంతి విప్రునికడ కేగి ఏల విలపించెదరని ప్రశ్నించెను. విప్రుఁడు 'బకుఁడు రావణునకు మేనమామ; రఘువరోరుశరాతి భీతుఁడై యా పురాంతరమున కనతిదూరమునఁ బర్వతబిలమందుండు [illegible]

సహముఁ జేయుచున్నాడు. 'బ్రాహ్మణుల బాధలకు మితిలేదు. నేను నా వంతువచ్చె'నని విన్నవించెను. 'దుష్టశిక్షణము రాజునకు విహిత కృత్యము. బ్రాహ్మణులందఱు భీమునకు మొక్కలిడుదుర'ని కుంతి మదినెంచి 'నాకేవురు పుత్త్రులు కలరు, ఒకని నర్పించెదను.' అని విప్రునకు ధైర్యము జెప్పెను. 'ఇడుమలకు లోనయి పుత్త్రులతోఁ గలసి భిక్ష్యాచరణముచేఁ గాలము గడుపుచుంటివి. నీపుత్త్రుని మృత్యువునకర్పించుటకుఁ జేతులాడవ'ని విప్రుఁడు పరిశుద్ధభావమునఁ బలికెను. 'వెఱపుమానుము; నాపుత్త్రుఁడతి బలాఢ్యుఁడు; మంత్రవిద్యావిశారదుఁడు; ఇంద్రాదులయిన నాతనిని గెలువఁజాలర'ని కుంతి చెప్పెను.

ధర్మనందనుం డేతెంచి భీముఁ డత్యుత్సాహ పూరితమనస్కుఁడయి యుండుటకుఁ గారణము నెఱిఁగి 'అరిపక్షము నుగూల్చుటకు భీముఁడొక్కఁడే సమర్థుఁడు. వానిని మృత్యువున కర్పించుట తగునా' యని తల్లినడిగెను. 'బకునకుఁ గాలమాసన్నమయ్యె. క్షణకాలము సూరకుండుము'ని కుంతి యానతిచ్చెను. భక్ష్యభోజ్యములను గుడుచుచు భీముఁడేగి క్షణములో బకుని బరిమార్చెను. పౌరులచ్చెరువొంది భీమునకు మొక్కలిడిరి. ద్రౌపదీ స్వయంవరమునుగూర్చి కథగాజెప్పి 'ఇచ్చోట నిలువఁదగ'దని వ్యాసుఁడు పాండవులకుఁ జెప్పి యదృశ్యుఁడయ్యె. 'పాంచాలనగరమున బహుకాల పర్యంతము మృష్టాన్నములు లభించు'నని చెప్పి విప్రులు పాండవులను తోడ్కొనిపోయిరి.

మాఱువేసమునఁ బాండవులు డాఁగియున్నారని యాజోపయాజులవలన నెఱిఁగి ద్రుపదుఁడు స్వయంవరము చాటించెను.

నిలీనరూపులయి పాండవులు క్షేమముగ నున్నారని వాసుదేవుఁ డెఱిఁగియు ధార్తరాష్ట్రులను వంచించుటకు బలసమేతుఁడయి నాగపురమున కేగెను. సత్యభామనిచ్చెదనని సత్రాజిత్తు వాగ్దానము చేసినందులకు కృతవర్మప్రేరితుఁడయి, కృష్ణబలరాములింటలేని సమయమున

జూచి, అక్రూరునిబుద్ధిబలమున నిజసోదరుని రావించి సత్రాజిత్తుని జంపి మణిఁదెచ్చి యర్పింపుమని యాజ్ఞనిచ్చెను. శతధన్వుఁడు దైత్యుఁడగుటవలనఁ బాపకార్యమందు ప్రవర్తించెను. జనకుని దేహమును తిలతైలమందునిచి సత్యభామ ద్వారకకుఁదెచ్చి శ్రీకృష్ణునకు విన్నవించెను. ఆసమయమున దూత యొకఁడేతెంచి ద్రౌపదీస్వయంవరమునుగూర్చి విన్నవించెను.

రూపనవావతారుండను, మహాపురుషలక్షణోపేతుఁడునగు భీముని ద్రౌపది వరించునని విప్రులు పాటలు బాడుచుండిరి. మనుష్యసంచారమునకు నిషిద్ధంబగు నిశీథసమయమున జలముల నేలముట్టితివని చిత్రరథుఁడు పార్థునిపై దివ్యాస్త్రములఁ బ్రయోగించెను. అర్జునుఁడాగ్నేయాస్త్రము నభిమంత్రించి ప్రయోగించెను. కాంచనవర్ణోపేతుఁడగు చిత్రరథుఁ డంగారవర్ణోపేతుఁడయి రక్షింపుమని ధర్మజునకు మ్రొక్కెను అదృశ్యవిద్యనిచ్చి ఆగ్నేయాస్త్రమును గ్రహింపవలయునని చిత్రరథునకు మనసుపుట్టెను.

ప్రాతఃకాలమునఁ బాండుపుత్త్రులు విప్రులతోఁగూడి ద్రుపదరాజ సభకేగిరి. పుష్పమాలికను హస్తమందిడికొని త్రిలోకసుందరియగు ద్రౌపది నిలువఁబడియుండె. వృక్షాగ్రమున మత్స్యయంత్రము వ్రేలాడుచుండె. అధోభాగమున జలాశయము నిర్మింపఁబడె. ప్రతిబింబమును జూచుచు వృక్షాగ్రస్థిత మత్స్యయంత్రమును ధనుర్బాణములచే నెవ్వఁడేయునో వానిని ద్రౌపది వరించునని ధృష్టద్యుమ్నుఁడుచ్చైస్స్వరములఁ బలుకుచుండె. శిశుపాలుఁడేసిన బాణము మాషమాత్రము తప్పిపోయెను. మద్రహస్తప్రముక్తబాణము ముద్గమాత్ర దూరమున నేగెను. జరాసంధుని బాణము సర్షపమాత్రదూరమునఁ జనెను. దుర్యోధనార్థము కర్ణుఁడేసిన బాణము యంత్రమునకు రోమావశిష్ట పథమున నేగెను. సూర్యచంద్రులవలె భీమార్జునులు పరీక్షాస్థానముఁజేరి ద్రౌపదీ ముఖపంకజముఁ దిలకించి యావెనుక మత్స్యయంత్రమును బరీక్షించిరి హస్తలాఘవమువాను

దగుశ్రీవాసుదేవునకు భీముఁడు నమస్కరించి మత్స్యయంత్ర భేదనో
పాయమును దెలిపి పార్థునకుఁ గీర్తిఁదెచ్చెను. ద్రౌపది భీమార్జును
లవద్దఁజేరి నవకంజమాలను విజయుని కంఠదేశమందిడెను. విప్రబా
లకు సాధ్వీమణి చిక్కెనని విప్రవరులు సంతోషమునఁ గరతాళ
ధ్వనులఁజేసిరి. ఓర్వలేక నరపాలకులు యుద్ధమునకు సిద్ధమయిరి.
కృష్ణునియాజ్ఞచొప్పున బలరామాదులు తటస్థులయి యుండిరి.

శల్యుఁడు భీమునిచేఁ, గర్ణుఁడు పార్థునిచేఁ బరాజితులయిరి.
'అమ్మా! భిక్షదొరికెన' ని ధర్మజుఁడువిన్నవించెను. 'మీరేవురు
ననుభవింపుఁడ' ని కుంతి సంతోషమునఁబలికెను. ప్రమాదికవచ
నమయినను, మాతృవాక్య మవశ్యము సన్మానింపబడవలయునని
యేవురు నిశ్చయించుకొనిరి. వాసుదేవుఁడు కులాలగృహమునకేగి
పాండవులతో ముచ్చటించి ద్వారకకేగెను. 'ద్రౌపది బిచ్చగాండ్ర
కుదక్కెను. స్థితిగతులఁబరికించిరమ్మ' ని ద్రుపదుఁడు పుత్త్రునిఁ
బంపెను. ఆచారవ్యవహారములనుబట్టి బాలకులు క్షత్రియులవలె
నుండిరి. ద్రుపదరా జతిచతురుఁడు బ్రాహ్మణగృహమునందుఁ
బుస్తకములను క్షత్రియగేహమునం దాయుధముల నమర్చియుం
చెను. ప్రభాతసమయమున ధృష్టద్యుమ్నుఁడు కుంతినిఁ బాండవులను
దోడ్కొని రాజసదనమునకేగెను. జ్ఞానబలమున భీముఁడు ధర్మ
జాదులను క్షత్రియసదనమునకుఁగొంపోయెను. ఆకృతిచే, స్వరము
చే, వీర్యశౌర్యప్రగల్భ్యపూర్వకగమనాదిక్రియలచే రాకొమరులేయ
నిద్రుపదుఁడు నిశ్చయించెను. బహుభర్తలకునర్పించుట ధర్మవిరుద్ధమ
నిధృష్టద్యుమ్నుఁ డాక్షేపించెను. వేదవ్యాసుఁడువిచ్చేసి "రాజోత్త
మా! ఏలసందేహించెదవు. దేవకార్యసిద్ధికై ధర్మాదులీరూపముల
నవతరించిరి. శ్యామలాదులు కలసి ద్రౌపదియయి యిట నవతరిం
చిరి. దివ్యదృష్టినొసంగెద. చూడుమ"ని విశ్వరూపమునుప్రదర్శించె
ను. ద్రౌపదీకల్యాణమహోత్సవసందర్శనార్థము, సమస్తరాజులు శ్రీ
కృష్ణుడునువిచ్చేసిరి. పాండవులతోఁగలసి శ్రీకృష్ణుఁడుకొంతకాలమువ

సించెను. సుయోధనాదులోర్వజాలక పాంచాలనగరమును ముట్టడించిరి చిత్రచిత్రకేతులను ద్రుపదపుత్త్రులిద్దఱు హతులయిరని విని పాండవులు రణరంగము జొచ్చిరి ; సుయోధనాదులు రణరంగమునుండి పఱువెత్తిరి. "రాజోత్తమా! ద్రౌపదితోఁగూడి నీపుత్త్రులు పాంచాలనగరమున క్షేమమున నున్నారు. నీవెంత ధన్యుఁడవయితివ' ని విదురుఁడు పలికెను. సుయోధనునకే ద్రౌపది లభించెనని ధృతరాష్ట్రుఁడు సంతసించి యమూల్య వస్త్రాలంకారములను అతిరయమునఁ బంపుమని యానతిచ్చెను. "పాండవుల' ని విదురుఁడు మెల్లనఁ బలికెను. ధృతరాష్ట్రుఁడు "సేమమే కదా! ఈ వార్త సుయోధనునకు విదితమే కదా! నిష్కారణము నా పుత్త్రులపై నిందమోపి పాపము మూటఁగట్టుకొంటిరి. పాండవులను హతులం గావింపుటకు నా పుత్త్రులకేమి యవసరము? " అని తడబడుచుఁ బలికెను. పాండవుల వృత్తాంతము నంతయు సంపూర్ణముగాఁ జెప్పి 'అన్నదమ్ములను రావించి అర్ధరాజ్యమునొసంగితివేని నీకపకీర్తి యుండదు. నీకులమభివృద్ధిగాంచును. నిక్కము పలుకుల" ని విన్నవించెను. పాండవుల రాకకు దేశవాసులందఱు సంతసించిరి. భీష్మాదికురువృద్ధులు పాండవులను రాజసదనమునందు నిలిపిరి. గాంధారి ద్రౌపది ననేకవిధముల గౌరవించెను.

ఒకదినమున గాంధారి కుంతినిఁ జేరఁదీసి 'అమ్మా! నీకోడలు నిఖిలభువనైకసుందరి. నా కొమరులు పట్టెడు దుర్వినీతులు. భీముఁడతిబలాఢ్యుఁడు. నేనడలుచున్నాను. మీగృహమందు వసించుట మంచిది' ని పలికెను. పాండుభూపాలునిభవనములలో వయిదేండ్లు పాండవులు సుఖముగానుండిరి.

కాశీరాజపుత్త్రికా స్వయంవరముఁ దిలకించుటకు భూపాలురనేకులు చనిరి. మాగధుఁడా సభకు నధ్యక్షుఁడు. నీతిదప్పి సుయోధనుఁడు వరగతకన్యను బలాత్కారముగఁ బట్టుకొనెను. రాజులందఱు కర్ణునిచేఁ బరాజితులయిరి. మాగధుఁడు రణరంగము జొచ్చెను. కర్ణుఁడు సుయోధను నవలోకించి 'అతిరథుఁడున ననుజులతోఁగూడి నాగపు

శమున కేగుము. మాగధుఁడు భీష్మాదులతోఁ బోరుసలుపుచు, శల్యుఁ డశ్వత్థామయును వెలసెనని, మాగధుఁడెఱుఁగును. నేనేవడనను నీ కపకీర్తియుండదని' దుర్యోధనుని తోఁబలికెను. మాగధుఁడు పరాజితుఁడయి 'నీబలపరాక్రమములకు సంతసించితిని. మదీయబాహుబలమున నంగరాజ్యములోసగము సంపాదించితిని. దానిని నీకిప్పుడు ధారవోసితిని నీవునాపక్షమున నుండుము ' ని కర్ణుని వేడుకొనెను. ఉమాంశతోఁగూడ, అలక్ష్మి కాశిరాజునకుఁ బుత్త్రికయయి జనించె. సుయోధనునకు లక్ష్మణుఁడను పుత్త్రుఁడును లక్షణయను పుత్త్రికయు పుట్టిరి, అతికాయుండే లక్ష్మణుఁడయ్యె. రావణాత్మజుఁడగు దేవాంతకుఁడే దుశ్శాసనుఁడు.

భీమపార్థుల బలపరాక్రమములను ద్రౌపదియొక్క నిరుపమాన సౌందర్యాది సద్గుణములఁ బరికించి ధార్తరాష్ట్రులోర్వకుండిరి. సుప్రజ్ఞ యను కళింగరాజునకొక పుత్త్రికయుండెను. స్వయంవర సమయమున దుర్యోధనుఁ డాకన్నియను బలాత్కారముగఁ బట్టెను. మాగధాదులు దుర్యోధనాదులనుబట్టి కారాగృహమందునిచిరి. భీముఁడేగి క్షణములో జరాసంధాదుల నోడించి దుర్యోధనాదులను విముక్తులఁ గావించెను.

ధృతరాష్ట్రుఁడు జాత్యంధుఁడు: పుత్త్రవశవర్తుండు: ఇంటిలోనిపోరు జూచి యేమియుఁదోచక ధర్మజునిరావించి " నాయుదుములఁ జూచుచుంటివికదా ? ఒక్కపూర్ణయునఁ గడుపునిండఁ గూడుండదు. నిదురయుందలలేదు. నాకొమరునిపై నిందమోపెదరు: వాఁడు కేవలము స్వార్థైకతత్పరుఁడు, అదియొక నేరమా? నీవుధర్మమూర్తివి. నేను క్షమపక్షపాతుండను. ప్రారబ్ధవశమున విరోధము ప్రాప్తించెను. అంధతిసేమమునుగూర్చి విచారించుట నాకువిహితధర్మమ్ము. కారణమునుగూర్చి చర్చించుటకంటె విరోధమును మొదలంటఁ ద్రుంచివేయుటకుఁ బ్రయత్నించుటమేలు. ఇకనూ అటుంటినేని, యాపాపమునాకు ఘటించును. వేర్వేరుగాఁ గాపురముంటిరేని స్వైరభావముఖ్యములో

నశించును. అనుజులతోఁ గూడి నీవింద్రప్రస్థమున కేగి రాజ్యము బాలిం పుము. కోశములో నర్థభాగము నీయధీనమున నుండు' నని చెప్పఁజా కెను. వేదవ్యాసుఁడు విచ్చేసి స్వహస్తోదకముచే భీముని యౌవరా జ్యాభిషిక్తుని గావించెను. శ్రీకృష్ణ వేదవ్యాసులను వెంటఁ దోడ్కొని పాండవులు ప్రభాతసమయమున నింద్రప్రస్థము ప్రవేశించిరి. పౌరులు ధ ర్మరాజుతో నేతెంచి 'మేమిచ్చోట వసించెద' మని భీష్మించుకొనిరి. ధర్మనందనుఁడు 'దుర్యోధనుఁడు ప్రజాపక్షపాతుఁడు. అతనియందీ షద్దోషమయినను లేదు. రాజప్రత్యక్షవిష్ణుఁడు అతఁడు పూజార్హుఁడ' ని పౌరులకు బుద్ధి సెప్పెను.

శ్రీకృష్ణవేదవ్యాసుల యాజ్ఞాప్రకారము విశ్వకర్మ విచిత్రనగ రమును నిర్మించెను. అల్పసంఖ్యాక జనయుక్తంబగు నప్పురము త ణములో నాగపురము నిమించియుండె. పాండవపాలిత రాష్ట్రమం దు సుఖమనుభవింపవచ్చునని తలఁచి రాష్ట్రాంతరములనుండి, అనేకు లింద్రప్రస్థమును వాసముగాఁ గైకొనిరి.

పాండవులేగిన వెనుక ధృతరాష్ట్రుఁడు దుర్యోధనునకుఁ బట్ట ముగట్టి దుశ్శాసనుని యౌవరాజ్యమందుంచెను.

ఆ॥ ౨౦. ధర్మరాజుఁడు యజ్ఞోద్దానతత్పరుఁడయి ధర్మమార్గమునఁ బుడమి బాలించుచుండెను. వర్ణాశ్రమధర్మ శిక్షణము, విద్యాశాస్త్రోపదే శము, ప్రజారక్షణము, భీముని యధీనమున నుండెను. కోశసంరక్ష ణము, వ్యయాధికారము, అంతఃపురజనగుణదోష విచారణము ద్రౌ పది చే నిర్వహింపఁబడెను. పరరాష్ట్రమర్దనమునకై యర్జునుఁడు నియో గింపఁబడెను. రాజ్యాంగకార్యసిద్ధికై నియమింపఁబడిన దాసజనమున కుజీతబత్తెముల నిచ్చుటకు నకులుఁడధికారి. సహదేవుఁడు సంధివిగ్ర హములకు సంపూర్ణాధికారముఁ గలిగి ధర్మరాజున కంగరక్షకుఁడయి యుండెను. సేనాని ధృష్టద్యుమ్నుఁడు. భీమపాలిత రాష్ట్రమున హరి విద్వేషి యందునకైన లేఁడు. శ్రీకృష్ణుఁడు తఱుచు పాండవులతోఁ గలసి శక్రప్రస్థమున నుండెను. ధర్మపత్నియగు శ్యామల, దేవి

యను నామమున, శిశుపాలునకుఁ బుత్త్రికయయిపుట్టి, ధర్మజుని వివాహమాడెను. ప్రహ్లాదానుజుఁడు సవిత్రునామక సూర్యాంశతో దేవకీకిఁ దమ్ముఁడై పుట్టి ధృష్టకేతుండని ప్రసిద్ధికెక్కె.

'భారతి, కాశీభూపాలునకుఁ బుత్త్రికయయి యవతరించి కాశీయనునామముచేఁ బ్రసిద్ధిఁ గాంచెను. స్వయంవర సమయమునఁ పై భీముని వరించెను. వైష్ణవుని వరించెనని మాగధాదులు కుపితులయి కదనము సలిపిరి. కందుకమునువలె మాగధుని భీముఁడు విసఱి విసఱి కొట్టెను. జరాసంధుఁడు గంగయందుఁ బడెను. రాక్షసునకు గంగాస్నాన ఫలమబ్బునాయను విషయము చర్చనీయము. మాహాత్మ్యజ్ఞానపూర్వక స్నానాచరణము వలన ఫలములభించుననియు, దుష్టులకును దురాచారరతులకును భాగీరథీస్నాన ఫలమబ్బదనియు నట్టివారలకు రుద్రపిశాచ జన్మము సిద్ధించుననియు వామనపురాణాంతర్గత నందకానన మాహాత్మ్యఘట్టమందున్నది. కాశీరాజపుత్త్రికయందు భీమునివలన సమానాఖ్య వాయ్వంశచే శర్వత్రాతుఁడను పుత్త్రుఁడుదయించెను.

శతధన్వునిఁ బరిమార్చుటకు శ్రీకృష్ణ బలరాములు ప్రతిజ్ఞఁ జేసిరి. 'తనసత్రమున నుండుమని శతధన్వుఁ డక్రూరునిఁ బ్రార్థించెను. 'శ్రీకృష్ణునకు నేనుదాసుఁడన' ని యక్రూరుఁడు పలికెను. శ్రీకృష్ణుఁడు బలసమేతుఁడగుచు శతధన్వుని వెంటనంటి చక్రముచే దునుమాడెను. మణివర మక్రూరున కొసఁగఁబడెనని శ్రీకృష్ణుఁ డెఱిఁగియు, విడంబనార్థము శతధన్వుని యొడలెల్లఁ బరీక్షించి, మణికానఁబడదని బలునితోఁ బలికెను. హలాయుధుఁడు కుపితుఁడయి విదేహానగరమునుగూర్చి చనెను.

బలరామ కృష్ణులకు వైరముదయించెనని దుర్యోధనుఁడు సంతసించి బలుని కడకేగి గదావిద్య నభ్యసించుచు నొకసమయమున సుభద్రకొఱకు యాచించెను. కృష్ణుఁడు తనమాట కడుగుఁదాట ననితలఁచి బలరాముఁడు సుభద్ర నిచ్చెదననెను. ప్రీతుఁడు దుర్యో

లనొనర్చిన పుణ్యఫలమున ద్రిజట ఉమాంశతో సుభద్రయయి దేవకియందుదయించెను. అక్రూర కృతవర్మలు భీతులయి దేశాంతరముల కేగిరి శ్రీకృష్ణుఁడు వారిని మరల రావించెను. యాదవులను బుత్తెంచి యుగ్రజునిఁగూడ రావించి శ్రీకృష్ణుఁడు 'శతధన్వదత్త మణిం దెచ్చి చూపుమ'ని అక్రూరు నడిగెను. ఉగ్రసేనునకును, హలాయుధునకును, జాంబవతికిని మణిపై నాశయుండెను. ఆమణి సత్యభామకుఁ దగియున్నదని కృష్ణుఁడుపలికి అక్రూరునకు మరలనిచ్చెను.

శ్రీకృష్ణుఁడింద్రప్రస్థమున కేతెంచి పార్థునితోఁ గలసి యమునాతటమున కేగి తనకొఱకుఁ దపోనిష్ఠనున్న కాళిందిని వివాహమాడెను వృషభరూపములఁ దాల్చిన రాక్షసులను హతముచేసి స్వయంవరమున నీలాదేవిని శ్రీకృష్ణుఁడు చేపట్టెను. నీలాదేవి రెండురూపముల వెలసెను. శ్రీకృష్ణుఁ డార్వురుభార్యలను వివాహమాడెను. మిత్రవింద కృష్ణునకు మేనత్తకూతురు; స్వయంవరమునందు కృష్ణునివరించి పుష్పమాలికనర్పించెను. భద్రను వాసుదేవుఁడు పరిగ్రహించెను.

మద్రరాజునకు లక్ష్మణియను పుత్రిక పుట్టెను. లక్ష్యప్రదేశమును భస్మముచేఁగప్పి తదుపరిభాగమున నొక సూక్ష్మద్వారమును గల్పించి లక్ష్యప్రదేశమును శివదత్తధనుర్వరముచేఁ గొట్టినవానికి లక్ష్మణనిచ్చెదనని మద్రరాజు స్వయంవరముఁ జాటించెను. ఆశచే ననేకరాజులేతెంచిరి. కర్ణజరాసంధాదులు సయిత మానభంగులయి చింతనొందిరి. కృష్ణసేవకై యవతరించిన కన్నియకొఱకు యత్నించుట ధర్మముకాదని భీమపార్థులూరకుండిరి. లక్ష్యమును భేదించి శ్రీకృష్ణుఁడు లక్ష్మణను జేపట్టెను; ఒకసమయమున బాండవులును, కౌరవులు ననేకరాజులును శ్రీకృష్ణ సందర్శనార్థము రైవతి నామక పర్వమునకేగిరి. రుక్మిణితోఁగూడి శ్రీకృష్ణుఁడున్నత మంచపై సమర్పఁబడిన దివ్యసింహాసనమున సుఖాసీనుఁడయియుండె. ప్రహ్వభావముఁజూపుటకై యెల్లవారలు కేల్మోడ్చి శ్రీకృష్ణుని పాదకమలమునకు నమస్కరించిరి.

ఈసమయమున నారదుఁడును విచ్చేసెను. శ్రీకృష్ణుఁ డాది నారాయణుఁడనియు, రుక్మిణి శ్రీమహాలక్ష్మియనియు బలికెను నీబలమును జాలుమని కుంతి శ్రీకృష్ణుని బ్రార్థించెను. పాండవ ధార్తరాష్ట్రాది సమస్తరాజ లోకప్రక్కఁజేరిరి. భీముఁడు, లీలకమునఁగృష్ణునితో వైరముఁ దలఁపఁడు; క్షణకాలములో నందఱురాజులు విరథులయి నిరాయుధుల్లయి పరాజితులయి కృష్ణునకుఁ గేలొగ్గిడ్డి జేజేలు సలిపిరి. వాయ్వాజ్ఞచే నారదుఁడు రుక్మిణికిఁ బారిజాతమునిచ్చి మరలిపోయెను.

రాజసభయందుఁ బలితో సమానముగా దివ్యసింహాసనముపైఁ గూర్చుండి రుక్మిణి పారిజాతము నందెనని సత్యభామ స్త్రీభావప్రదర్శనార్థము కృష్ణునితోఁ గలహించెను. కామిజనవిడంబనార్థము శ్రీకృష్ణుఁడు ‘ఎందులకలగితివి? పారిజాతముపై నాశయుండెనేనియా వృక్షమునర్పించెదన’ ని బలుకుచుండగా ద్వారపాలకుఁడువ సర్పించి శక్రుఁడు విచ్చేసెనని విన్నవించెను. ‘నరకాసురుఁడనుఁ జావగొట్టెను. కుండలములు దితిచేనపహరింపఁబడెను. రక్షింపుమ’ ని దేవేంద్రుఁడు వేడుకొనెను. ‘నరకాసురునిఁ బరిమార్చుట నీకుఁ దక్క నన్యులకు నలవికాద’ ని మునులును విన్నవించిరి శ్రీకృష్ణుఁడు సత్యభామాసమేతుఁడయి ప్రాగ్జ్యోతిషపురము బ్రవేశించెను. విష్ణుదేవుఁడు క్రోడరూపమున నవతరించినప్పుడు భూదేవియందు నరకాసురుఁడుదయించెను. బ్రహ్మదత్తవరప్రభావమున నీతని నెవ్వరును గెలువఁజాలరు. మంత్రులేవురును వరబలదర్పితులే. గిరిదుర్గాధఃప్రదేశమున జలదుర్గము నిర్మింపఁబడెను. క్షురధారోపములగు నారువేల పాశములతోఁ గట్టబడిన దుర్గము వేఱొకటి కలదు. ఇత్యాది మురనిర్మితము. అగమ్యంబులయి, అతార్యంబులయి, అభేద్యంబులయిన దుర్గములా పురము నభిరక్షించుచుండెను. అశనోపమగదా ప్రహారములచే గిరి దుర్గమును శ్రీకృష్ణుఁడు ధ్వంసముగావించి వాయ్వస్త్రముచేఁ జలదుర్గమును శోషింపఁజేసి, మురనిర్మిత పాశములను

ఖడ్గముచేఁ దెగఁగోసెను. మంత్రులేవురు, ముప్పదియైదుగురు ఘం
త్రిపుత్త్రిలు రణమందు వాసుదేవునిచే హతులయిరి. ముప్పది యక్ష
ౌహిణీల సేనలను దోడ్కొనివచ్చి నరకాసురుఁడు కృష్ణునెదు
ర్కొనెను. సమస్తసేనలు హతమయ్యె. నరకాసుర హస్తప్రయుక్త
ఘోరాస్త్రములన్నియు వాసుదేవునిచే సంహరింపఁబడెను. ఏయ
స్త్రము ప్రయోగార్హమయి యేఁడునో రాక్షసరాజునకుఁ దోఁచదా
యె. తుదకు నరకాసురుఁడు బ్రహ్మదత్త శతఘ్నినిఁ బ్రయోగించె
ను. జాజ్వల్య మానాగ్నులతో బయలు వెడలివచ్చిన శతఘ్నిని వా
సుదేవుఁడు కబళించి, అజ్ఞజనసమ్మోహనార్థము మూర్ఛాగతి నభి
నయించెను. నరకాసురుఁడు సంతోషమున నుప్పొంగెను. అంతట
సత్యభామ ధనుర్వేదమును శ్రీకృష్ణున కర్పించెను. క్షణములో వా
సుదేవుఁడు రక్కసునిఁ జక్రముచే సంహరించెను. సత్యభామా
సమేతుఁడయి శ్రీకృష్ణుఁడు నరకాసురుని యంతిపురమున కేగెను.

పంచభూతాభిమాన దేవతలలోఁ బృథి వ్యభిమానదేవత
యందు రమావేశము బహుళమయియున్నది. కుండలముల నర్పించి
పౌత్రినిఁగాచి రక్షింపుమని భూదేవి వేడుకొనెను. కుబేరాదుల నో
డించి నరకాసురుఁడు తెచ్చిన ధనమును భగదత్తునకర్పించి కృష్ణుఁ
డాఱువేల చతుర్దంతులను ద్వారకకుఁ బుత్తెంచి, సుప్రతీకాఖ్యగజ
మును, అఱువదినాల్గు తెల్లయేనుఁగులను భగదత్తునకు మరల నీచ్చె
నని హరివంశమునఁ జెప్పఁబడియున్నది. ప్రాగ్జ్యోతిషమందు స్థాపిం
పఁబడిన హేమరత్నోచ్ఛ్రితమును ద్వారకకుఁ బంపఁబడెను.
పదియాఱువేల సూర్యరుకన్నియలఁ బట్టితెచ్చి నరకాసురుఁడొక
మూలనునిచెను. వారందఱును రూపవతులు, గుణాఢ్యులు, అక్షత
యోనులు, వీరిలోఁగొందఱు దేవగధర్వకన్యలున్నారు. అగ్నిపుత్త్రి
లనేకులాదుజన్మమునన్ శ్రీకృష్ణునకు భార్యలయి యుండుటకుఁ దప
మొనర్చిరి. వారలకు నప్సరత్వము సిద్ధించెను. కొందఱు రాజకుల
ములందు మఱికొందఱు దేవగంధర్వులందును జనించిరి. ఈయోషి

జనమును శిబికములందుంచి శ్రీకృష్ణుఁడు ద్వారకకుఁ బుత్తెంచెను. యోజనద్వయపర్యంతము వ్యాపించియున్న రత్నపర్వతమును వాసుదేవుఁడు నిజబాహువులచే నెత్తి గరుడస్కంధమున నునిచి ద్వారకకుఁ బంపెను. దేవలోకమున కేగి శ్రీకృష్ణుఁడదితికిఁ గుండలములనర్పించి సత్యభామతోఁ గూడి నందనోద్యానవనమందు విహారములు సలుపుచుండెను. సమస్తకామదంబయి సర్వజనార్తిహరంబగు పారిజాతవృక్షముఁ జూచి 'మదీయగృహాంగణమున స్థాపింపు'మని సత్యభామపతిని వేడుకొనెను. వృక్షరాజమును హస్తమందిడికొని గరుడారూఢుండయి కృష్ణుఁడు ద్వారకకుఁ బయలువెడలెను. ఈవృక్షము కొఱకు శచి పట్టుబట్టెను. అజ్ఞతవలన నింద్రాదులు కృష్ణునెదుర్కొని పరాజితులయిరి కుబేరుఁడు సత్యభామచేఁ బరాభూతుఁడయ్యె. వరుణవహ్ని యమాది దేవతలు భీతులయి పఱువెత్తిర. ఇంద్రుఁడు ప్రయోగించిన వజ్రాయుధమును కృష్ణుఁడు వామహస్తముచేఁ బట్టుకొనెను. ఇంద్రునిఁ జూచి సత్యభామ యుపహసించెను. వజ్రాయుధుఁడు సత్యభామకు మ్రొక్కి మణిపర్వతశృంగము నర్పించెను. జగదేకనాయకునకు నరకాసుర వధయు పారిజాతాపహరణమింపాటి కార్యములా? పారిజాతము రత్నగిరిశృంగము సత్యభామ గృహాంగణమునందు స్థాపింపఁబడెను. పదియాఱువేల నూర్వురంగనలను శౌరి పరిణయమంది వేర్వేఱు రత్నప్రాసాదములఁ గట్టించి యిచ్చెను. ప్రతిభార్యయందుఁ బదుగురు పుత్త్రులు నొక పుత్త్రికయు బుట్టిరి. ప్రద్యుమ్నసాంబాదులు పదునెనమండుగురు మాత్రమగ్రగణ్యులయి మహారథికులయి యుండిరి. కృష్ణసుతులందఱును దేవాంశసంభూతులే.

సాంబుని వెంటఁదోడ్కొని ప్రద్యుమ్నుఁడు నాగలోకమునకేగి కదనమున వాసుకినిమయుని నోడించి కప్పముఁ గైకొనెను. విలాసార్థమన్నదమ్ములు నాకలోకమున కేగిరి. రోషమున శక్రసుతులు కయ్యమునకుఁ గాలుద్రవ్విరి. జయంతుఁడు ప్రద్యుమ్నునిచే వృషభుఁడు

సాంబునిచేఁ బరాజితులయిరి. సురనాయకుఁడు కృష్ణపుత్త్రులను శ
రణుజొచ్చెను. అనేకవేల భార్యలతోఁ గృష్ణుఁడెటుల గ్రీడించుచుం
డెనోయని సంశయముతోఁచి నారదుఁడు ద్వారకకు విచ్చేసెను.
పదియారువేల సౌధంబులలోఁ బ్రతియింటఁ గృష్ణుఁడే కానఁబడెను.
మునివరుఁడు భీతుఁడయి వాసుదేవునకుఁ బ్రణమిల్లి నిజధామమున
కేగెను.

ద్రౌపదీనిమిత్తమున నన్యోన్య కలహములకుఁ జోటీయక
సౌహార్ద్రభావమున నుండుమని పాండవులకు బోధించుటకుఁ గమల
జుఁడు నారదునిఁ బుత్తెంచెను. భీమునితో సంపూర్ణభోగము లనుభ
వించుటకు ద్రౌపది శచ్యాదులను నిద్రాపరవశలం గావించెను. ఈ
విషయము నెఱిఁగి మునివరుఁడు 'పరులచేఁ జావులేకుండ సుందోపసుం
దులు బ్రహ్మవలన వరములనంది ముల్లోకములను బాధించుచుండిరి.
కామపీడితులయి యన్నదమ్ములిద్దఱు తిలోత్తమను వరించిరి. బల
వత్తరునిఁ జేపట్టెదనని తిలోత్తమ పలికెను. పరస్పర జయాభికాం
క్షవలన నన్నదమ్ములు పోరుపెట్టుకొని తుదకు హతులయిరి. కార్చి
చ్చునయినఁ జల్లార్పుటకు సులభమగును కాని, కలహమును మాన్పుట
కు నెవరికి సులభము కాదు. ఒక్కొక వత్సర మొక్కొకనితో ద్రౌపది
కాపురముఁ జేయనగును. ఆకాలమున మీలో నన్యులామెను పర
సతిగాఁ దలంపవలయు. ప్రమాదముచేనయిన నామెను గన్నెత్తిచూ
చినవాఁడు బ్రహ్మచర్యవ్రతనిష్ఠనుండి యొకసంవత్సరము తీర్థ
యాత్ర సలుపనగునని కట్టుబాటులఁ జేసికొనుట మంచిద'ని
చెప్పెను.

యుధిష్ఠిరుని సదనమున ద్రౌపది కాపురముఁ జేయుచున్న
కాలమునఁ 'బార్థుఁడు' గోరక్షణార్థము శస్త్రాగారమునకేగి 'శస్త్రము
మును గ్రహించి మరలివచ్చి దస్యుని సంహరించి విప్రునకు గోవు
నర్పించెను. ప్రతిజ్ఞాభంగము క్షాత్రధర్మము కాదని తీర్థయాత్రకుఁ
బోయివచ్చెదనని పార్థుఁడు విన్నవించెను. మార్గమధ్యమున భాగీర

థియందు స్నానముజేయుచుండ బార్థుని నాగకాంత నాగలోకమునకుఁ దోడ్కొనిపోయి తండ్రికర్పించెను. 'ఈపెభర్త గరుడునిచే హతుఁడయ్యె. ఈపెకుఁ బుత్త్రభిక్షము బెట్టుమ' ని తండ్రి ప్రార్థించెను. బ్రహ్మచర్యవ్రత నిష్ఠనుంటినని పార్థుఁడెన్నివిధములఁ బ్రార్థించినను నాగకాంత పట్టుబట్టెను. సద్యస్కాలమున వరుణకుజాంశలతో నిరావంతుఁ డుదయించెను. లోకములో బ్రాయశః పితృమాతృ జాతిగుణములు సంతానములయందుఁ బరిణమించుచుండును. విధవబిడ్డఁ గనెనని నాగలోకవాసులు మాతాపుత్త్రులను వెలిపెట్టిరి. నాగకాంత పుత్త్రునిఁదోడ్కొని దేవలోకమునకేగి యచట సన్మానింపఁబడెను. తేజీయసులకు సత్యాత్యయ దోషము లంటవని వేదశాస్త్రప్రసిద్ధ ప్రమాణములున్నవి. ధర్మభీరులయెడలఁ బార్థునకమిత ప్రేమయు, భక్తియుగలదు. అద్దాన శ్రీస్త్వాపరాధ దోషముకాని బ్రహ్మచర్యాతిక్రమణ దోషముకాని పార్థునకంటకుండెను.

తీర్థయాత్రాక్రమమునఁ బార్థుఁడు పాండ్యదేశము బ్రవేశించెను. పాండ్యరాజగు వీరసేనునకుఁ జిత్రాంగదయను పుత్త్రిక కలదు. సుగ్రీవాంగ సంగనిమిత్తక దోషమున వాలిభార్యయగు తార శచీదేవితో నేకీభావమునొందక యంతరిక్షమునఁ జిరకాలముండి పాండ్యభూపాలుని గేహమునఁ జిత్రాంగదయయి జన్మించెను. ఆ దోషమునఁ జిత్రాంగదకు సర్వదా పార్థునితోఁగలసి యుండుటకుఁ దగినయోగ్యత కలుగదాయెను. ఈపుత్త్రికయందుఁ బుట్టిన పుత్త్రుఁడు నాకుఁ బుత్త్రుఁడయి యుండవలయున' ని చెప్పి చిత్రాంగదను సంవత్సరాంతమునఁ బాండ్యరాజు పార్థునకర్పించెను. ఫల్గుణుఁడు ప్రవాసమునుగూర్చి బయలువెడలెను. విప్రునపహసించిన తప్పునకైయప్సరసలేవురు గ్రాహదేహము నాశ్రయించి భూమిపైఁ బుట్టుటకు శపింపఁబడిరి. అర్జునుఁడు దాహపీడితుఁడయి జలములందు డిగి గ్రాహములచేఁ బట్టువడెను. నిజబలముచేఁ బార్థుఁడు గ్రాహములనుదెచ్చి తీరమునఁ బడవైచెను. అంతట శాపవిముక్తినొంది

యువ్వరసలు నిజలోకమున కేగిరి. సుభద్రను దుర్యోధనున కొసఁగుట కు బలరాముఁడు తలఁచెనని యతివేషముదాల్చి ఫల్గునుఁడు శ్రీకృష్ణుని సన్నిధికేతెంచెను. వాసుదేవుఁడు మందహాసముజేసెను. హేతువేమని సత్యయడిగెను. యతివేషధారియయి ఫల్గుణుఁడు వచ్చి యున్నాఁడని కృష్ణుడుపలికి 'పార్థా! వెలువుమానుము. సుభద్రను నీకునొసఁగెద రైవత పర్వతమునకు నేగుము. ఇదిగో నేనునువచ్చెద' నని యానతిచ్చెను. హలాయుధుఁడు యతినిఁజూచి వందనాది సత్క్రియలొనర్చెను. 'ఈవుగుణజ్యేష్ఠుఁడవు మహానుభావుండవ' నుచు పార్థుఁడు బలునకుఁ బ్రణమిల్లెను. 'ఈయతివరుఁడు సర్వజ్ఞుఁడు, వక్త, మహనీయుఁడు; కావునఁ గన్యాగారమున వాసస్థానము నీయఁదగున' ని బలరాముఁడు తమ్మునితోఁ బలికెను. 'సన్యాసియయినను యువకునకుఁ గన్యాగారమునఁ జోటీయఁదగదు. దోషము వాటిల్లున' ని కృష్ణుఁ డాక్షేపించెను. 'ఆప్తవిద్యుని యెడల శంకింపఁ బనిలేద' ని హలాయుధుఁ డానతిచ్చెను. యతివరునకు శుశ్రూషలఁ జేయుచుండుమని శౌరి సుభద్రకు నుపదేశించెను. ఫల్గుణుఁడు పారివ్రాజ్యకాలమంతయు సత్కథల ననువదించుచుండెను. పార్థునకు సుభద్ర నొసఁగబడునని దేవకీ వసుదేవులకును సాత్యకాదులకును మాత్రము విదితమయియుండె. దుర్యోధనుఁడే తగినవరుఁడని రోషసావేశము సనుద్ధవుఁడు వాదము లాడుచుండెను. ఒకదినమున యాదవు లుత్సవసందర్శనార్థము బలునితోడఁ గొని పోయిరి. సుభద్ర యతివరునిఁజూచి 'అనేకతీర్థములను సేవించితివికదా! పాండవుల నెప్పుడయినఁ జూచితివా? వారలకనామయమేకదా' యని ప్రశ్నించెను. కుశలమునుగూర్చి విప్రుని, అనామయమునుగూర్చి క్షత్రియుని, క్షేమమునుగూర్చి వైశ్యుని, ఆరోగ్యమునుగూర్చి శూద్రునిఁ బ్రశ్నింపవలయునని కూర్మపురాణమునందున్నది. 'పార్థుఁడు తీర్థయాత్రకుఁ బోయెనని వింటిని. అతని నెచ్చటనయినఁ జూచితివా' యని సుభద్రమ్రుకలఁ బ్రశ్నించెను. ఇచ్చోటనిప్పుడే చూచితినని యతివరుఁ

డుత్తరముఁ జెప్పి మందహాసము జేసెను. 'వివరముగాఁ జెప్పుమ'ని సుభద్ర ప్రార్థించెను. 'ఎంత వెఱ్ఱిదానవు. ఏనే యర్జునుఁడన'ని యతివరుఁడు పలికెను. హర్షముచే నుప్పొంగి సుభద్ర పార్థుని దిలకించి క్షణములో సిగ్గుతోఁచి యేమియుఁ బలుకక యూరకుండెను. పుస్తెగట్టెదనని పార్థుఁడు ద్వేగమునఁ బలికెను. రహస్యముగా వివాహమాడుట తగదు. బంధుగులలో నగుబాట్లగును. సమయముకొఱకుఁ జూచుచుండుమ'ని సుభద్ర పలికెను. స్మరణమాత్రమున వాసుదేవుఁడు, దేవకీ వసుదేవాది బంధుజన సమేతుఁడయి, విచ్చేసి సుభద్రార్జునులకు విధిపూర్వకముగా వివాహము గావించెను.

ప్రాతఃకాలమున సమస్తాయుధములతో నిండియున్న రథము నెక్కి సుభద్రాయుతుండయి యర్జునుఁడు పురవాసుల కగపడెను. త్రిదండి, కోదండపాణియయి, కన్యనపహరించి పఱువెత్తుచుండెనని రక్షకభటు లడ్డగించిరి. సుభద్ర సారథ్యము సలుపుచుండెను. వధూవరు లెట్టకేలకు బహిర్ద్వారము జేరిరి. పురరక్షణార్థము బలుఁడచ్చోట సేనలనునిలిపెను. బలునకుఁ బ్రీతిఁజేసినటుల నటించుచు సేనానియగు విపృథుఁడు 'పార్థుఁడు నన్నోడించి సుభద్రాసమేతుఁడయి పోవుచున్నాడ'ని బలునితో విన్నవించి, పార్థుని బరిమార్చుటకు బలుఁడు బయలువెడలెనని కృష్ణునితో రహస్యమునఁ జెప్పెను. వాసుదేవుఁడు సుధర్మనామ సభకు విచ్చేసి మోమెత్తి దీర్ఘాలోచనము జేయుచుండినటుల నటించెను ప్రద్యుమ్నాదు లట్టహాసములఁ జేయసాగిరి. 'వారికి విరోధమొనర్చితి రేని జయముకలుగదు కావున నాతని మతమెఱుఁగుఁడ'ని బలుడానతిచ్చెను. శ్రీకృష్ణుఁడు 'అనేక దోషములు వాటిల్లునని ప్రప్రథముననే బలునితోఁ జెప్పి యుంటిని. అగ్రజుని యాజ్ఞనుమీఱి నడువరాదని యూరకుంటిని. ప్రత్యక్షమునఁ గన్యాపహరణము చేయబడెనేని మనకు మానహానియగును. కన్యావరులసౌమ్ము పార్థునితోఁ దుల్యుఁడెవ్వఁడు? సుభద్రను వేఱొకనికిఁ గట్టిపెట్టనేల? విజయుఁడు కౌరవేయులకుఁ బౌత్రుఁడు, మఱి మేన

యుత్తకౌమారుఁడు, వీరతముఁడు, గుణాఢ్యుఁడు, శక్రసుతుఁడు, బ్రతిమాలియు, నిట్టిరూపాఢ్యునకు నర్పింపనగు. ఇప్పుడేమి నష్టమగా యెను? ఊరకుండుటయేమేలని చమత్కారముగఁ బలికెను. సుభద్రార్జునులు శక్రప్రస్థము చేరిరి.

చిత్రరథాభిరామకిశోర గోపాల బలనామాత్మక విశ్వేదేవులను గంధర్వముఖ్యులేవురు యుధిష్ఠిరాదులకుఁ బుత్త్రులయి ద్రౌపదియందు వరుసగాఁ బుట్టిరి. అభిమన్యుఁడు సుభద్రయం దుదయించెను. ఈతఁడు చంద్రాంశ సంభూతుఁడు. మఱియు శ్రీకృష్ణసన్నిధాన విశేషమువలనే నత్యధికుఁడయియుండె. శ్రీకృష్ణపార్థులు రథారూఢులయి ఖాండవవనమున కేగిరి. కృశానుఁడు విప్రరూపము దాల్చి వనార్థినయివచ్చితిని. నాకు కారణమునఁ గొంతబలము నశించిపోయెను. ఖాండవవన భక్షణానంతరము యథాపూర్వమునాకు బలముకలుగునని కమలభవుఁ డానతిచ్చెను. ఖాండవవనము శక్రవశమునమున్నది. అతఁడువిఘ్నకరుఁడయి వర్తిలుచున్నాఁడని విన్నవించెను. అరదము, దనుస్సు నాకిపుడుండెనేని సహస్రాక్షుని నెదుర్కొనియెదనని పార్థుఁడు నుడివెను. ఇంద్రార్జునులకు భేదము లేదు; కానిచ్చినవరము నింద్రుఁడు సన్మానించునని, పార్థునకు ధైర్యముతోఁ జెను. కృశానుఁడతిరభసమున నాకాశాంబుధిపతిని కడకేగి చక్రముదెచ్చి కృష్ణునకర్పించెను. విష్ణుచక్రమున కనంతరూపములు కలవు. బ్రహ్మసంబంధమగు గాండీవమును శుభాశ్వయుత రథమును, తూణీరాక్షయ సాయకములను, హనుమత్ప్రతిమాంకిత ధ్వజమును, వీతిహోత్రుఁడు వరుణునివలన సంపాదించి ధనంజయున కొసఁగెను. లక్షమణువుల భారముఁగల గాండివము శ్రీకృష్ణానుగ్రహమువలనఁ బార్థునిచే ధరింపఁబడెను, అర్జునుఁడు జ్యాఘోష మొనర్చి నవర్యంతము విస్తృతంబయిన శరజాలమును నిర్మించెను. హవ్యవాహనుఁడు సముద్ధితార్చి యుత్తుంగుఁడయి వనమును ధహింపసాగెను. సహస్రాక్షుఁడేతెంచి వరుణునిఁ బాధించి పుష్కలావర్త మేఘములతో

నమితవర్షములు గురిపించెను. ఇంద్రుఁడు కృష్ణపార్థులతోఁ గదన మునలిపి పరాజితుఁడయి తెలివినొంది కృష్ణునకుఁ బ్రణమిల్లెను. బ్రహ్మాదులు సంతసించి నిజాస్త్రములను విజయున కొసంగిరి. అయమగ్నే జరేత్యాది మంత్రములచేఁ బ్రార్థితుఁడయి హుతాశనుఁడు నాలుగుపక్షులను రక్షించెను. అశ్వసేనుఁడు తక్షకునకుఁ బుత్త్రుఁడు. తక్షకునిభార్య పుత్త్రిని నిజకంఠదేశమున నిడికొని అంబరమార్గమున నేగెను. పార్థుఁడేసిన బాణమునకుఁ దక్షకభార్య హతమయ్యె. అశ్వసేనుఁడు భిన్నపుచ్ఛుఁడయి శేషమునఁ బార్థునిబాణములో డాగియుండె. జీవితార్థియగుచు మయుఁడు 'వాసుదేవునకుఁ జెప్పి రక్షింపుమ'ని అర్జునునిఁ బ్రార్థించెను. శ్రీకృష్ణుని యాజ్ఞచొప్పున మయుఁడతివిచిత్రసభను నిర్మించి ధర్మరాజున కర్పించెను.

అధ్యాయము 21

సూర్యోపరాగ సమయమున కురుక్షేత్రమునందు శ్రీకృష్ణుఁడు వసుదేవునిచే యాగములఁ జేయించి పాండవులతోఁగలసి ద్వారకవిచ్చేసి, అశ్వమేధమునకు సంకల్పముఁజేసెను. ప్రద్యుమ్నాదులు శ్రీకృష్ణునిరథముపైనెక్కి జరాసంధాదులనోడించి లోకవిలక్షణంబయినమాహాత్మ్యమును యామద్వయకాలములోఁ బ్రదక్షిణముగాఁ ద్రిప్పు కొనివచ్చిరి. విప్రుఁడొకఁడువచ్చి "జన్మించినతోడనే నాపుత్త్రులదృశ్యులయ్యెదరు. రక్షించుటకు కృష్ణుఁడయినచాలకుండెన" ని పలికెను. "నేను కేశవుని వంటివాడనుకాను. నాపేరర్జునుఁడని యెఱుఁగుదుమ" ని పలికి ధనంజయుఁడు కృష్ణసన్నిధికేగి విప్రశిశు సంరక్షణార్థముపోయివచ్చెదనని విన్నవించెను. 'ఇకార్యము నీవలననగునా?' యని కృష్ణుఁడడిగెను. 'అసమర్థుఁడ నయితినేని వహ్నిం జొచ్చెద'నని యర్జునుఁడు ప్రతిజ్ఞజేసెను. అస్త్రదిగ్బంధన మాహాత్మ్యములవలనఁగాపాలు విప్రపత్నికీసమయమునఁ బ్రాణములేని పుత్త్రుఁడుదయించెను; విప్రుఁడాక్షేపించెను; సిగ్గునొంది పార్థుఁడు దేహముఁ ద్యజించుటకు సిద్ధమాయెను. శ్రీకృష్ణుఁడు పార్థునివెంటఁదోడ్కొని

బృహద్రథముపైనెక్కి ఉత్తరముగాఁబోయి సమస్తసముద్రములఁ దాటి చక్రముచే గాఢాంధకారముఁ బోఁదోలి అముక్తస్థానమున విప్రపార్థులనునిలిపి, నిజధామముఁజేరి మూలరూపములోఁ బ్రవేశించి సునందాదులచే విప్రకుమారులను రావించి మార్గమధ్యమున విదూరదంతవక్త్రులను బరిమార్చి అర్ధముహూర్తములో ద్వారకకువిచ్చేసి పుత్త్రులను విప్రునకర్పించి దీక్షాసమయమునఁ బురమువిడిచి పోతినని లోకశిక్షణమునకై ప్రాయశ్చిత్తము జేసికొనెను. లోకాలోక మాహాత్మ్యమంతయుఁ బార్థున కుపదేశించి 'ఏనవ్యయుఁడను, అనంతుఁడను, సర్వనియామకుఁడను, సర్వోత్తముఁడను, సర్వవ్యాపకుండను సర్వము మద్వశమున నున్నది. ఈవును మద్వశవర్తుండవే. దర్పవాక్యములఁబలుకకుము. సర్వమునాయందర్పించి భక్తివిశ్వాస యుక్తుఁడవయి మెలంగుచుంటివేని నినురక్షించెదను. మద్విముఖులు సమస్తకష్టముల పాలగుదుర'ని కృష్ణుఁడు పార్థునకు బోధించెను. నారదుఁడేతెంచి లోకాంతరములనుగూర్చి ముచ్చటించెను. ధర్మరాజు 'దేవా! సర్వజగత్కర్త నారాయణుఁడనియు, వేదాభిమానదేవతలు సర్వదా బ్రహ్మను సేవించుచుందురనియు, దేవతలు మునులు హరిశ్చంద్రుఁడు శక్రసేవకులనియు, సమస్తరాజులు, మాతండ్రియగుఁ బాండుభూపాలుఁడును యమసేవకులనియు, యమునిసభాతలంబున శ్రీరాముఁడు పాస్యమానుఁడనియు, వామనుఁ డింద్రునకుపాస్యుఁడనియు, వివిధావతార రూపములను బ్రహ్మ సర్వదా యుపాసించుచుండుననియు, నాగాదులు వరుణపరిచారకులనియు, మత్స్యరూపుఁడగు శ్రీహరి వరుణసభాతలమున నర్చింపఁబడుచుండుననియు, గంధర్వులు కుబేరానుచరులనియు, లయకర్తయగు కల్కిరూప శ్రీహరి కుబేరునిచే నర్చింపఁబడుచుండుననియు, మృగభూతముల కధినాథుఁడగు రుద్రుఁడు సర్వదా శ్రీనృసింహునిఁ బూజించుచుండుననియు నానతిచ్చితిరి. ఇంద్రసభాతలమున హరిశ్చంద్రుఁడేల వసింపఁగలిగె? మాతండ్రికట్టి భాగ్య

ములఁ గీయుగ్రవాయునా' ని ధర్మరాజడిగెను. నారదుఁడు 'ఇంద్రలో కమ్మున త్రిలక్షణోన్నతస్థితి యబ్బుటకై రాజసూయము జేయుమని చెప్పెను. ధర్మజునివద్దను సారథి ద్వారకకేగెను.

ఆసమయమున దూత యొకఁడేతెంచి 'నిబంధితులను రుద్ర యాగమునందు బలిగా నర్పించుటకు మాగధుఁడు సిద్ధముగనున్నా డ' ని కృష్ణునకు విన్నవించెను. వాసుదేవుఁ డింద్రప్రస్థమున కేగి 'నీవొనర్పఁబూనిన రాజసూయమువలనఁ దగినవానికి బ్రహ్మపదము సిద్ధించును. దైత్యేతరులకు స్వాస్వయోగ్యతకుఁ దగినలోకములు సిద్ధించును. మహాత్ములతో నగ్రగణ్యుఁడయ్యు నీ జనకుఁడు శక్రుని సహవాసించిన కతన స్థానభ్రష్టుఁడాయె' నని ధర్మనందనునితోఁ బలికి వృకోదరునిఁ జూచి 'జరాసుతునిఁ బరిమార్చుటకు మీలో నెవ్వడు సమర్థుఁడి' ని యడిగెను. ధర్మరాజు 'ఇక నీయాగము జేయుట మానరాదుగదా?' యని పలికెను. 'కార్యసిద్ధికై ప్రయత్నము మొదటికారణము. వాసుదేవుని యనుగ్రహమువలన సర్వము చేకూరున' ని భీముఁ డగ్రజునిఁ బురికొల్పెను. 'పారమేష్ఠి పదమునకుఁ దగిన వీరుఁడె జరాసంధునిఁ జంపఁగలఁడ' ని కృష్ణుఁడు మరలఁ బలికెను. 'కలహాసంగిలివేసి పార్థునిఁ దోడ్కొనిపోయి జరాసంధుని నరతమాలింపుచెద' నని భీముఁడు విన్నవించెను. 'భీమార్జునులు నాకుఁ బ్రాణసఖులు. మత్ప్రాణములకంటె నధిక ప్రియుఁడవీవు. మాకు నీరిపలదలుచున్నవి. రాజసూయ యాగాకరణమందుఁ బ్రత్యవాయ మేమియును లేదు. ఊరకుండెదన' ని ధర్మజుఁడు సమస్కరించెను. శ్రీకృష్ణ భీమపార్థులు మువ్వురు మాగధునిఁగోటఁ బడఁగొట్టి, అంతిపురముఁజొచ్చి మాషనామక మహాసుర కంఠనాళ కృత భేరీత్రయమును భగ్గించి యుద్ధార్థము జరాసంధా! జరాసంధాయని కేకలిడిరి. స్నాతక వేషధారులయివచ్చిన విప్రులను క్షత్రియులుగా నెఱిఁగి, మాగధుఁడు 'పూజార్హంబయిన పర్వతాకార లింగము నేల ధ్వంసము జేసితిరి. ఆపణమున కేగి పుష్పహార

ముగ గంభీరోత్పాదులను గైకొనుటకునా? మధు బ్రాహ్మణులచే మంగళస్నానము కృష్ణునితో నతిచెను. కృష్ణుఁడు ఒకటే భీముండా తండ్రియునిఁ జేసుకృష్ణుఁడను. వేదవాక్యంబను యాగంబునఁ జేయఁ బూనుకొని, నాబంధుగులను బలిగానర్పించుటకుఁ దలంచితివని అలంచివచ్చితిమి. పశ్చాత్తప్తుండవయి శరణుఁజొచ్చితేని, బ్రతికెదవని భీ బోధించెను. జరాసంధుఁడు 'యుద్ధమునకు సిద్ధముగా నున్నాను. నీబంధువులలో నొక్కనితోయుద్ధ మిదె చేసెదన'ని స్పష్టముగాఁ జెప్పె. శ్రీకృష్ణుఁ డాదినారాయణుఁడు. పార్థుఁడే బలుఁడు వృకోదరునితోఁ బోరునలువుట వరంబ'ని తలఁచి పుత్రునికిఁ బట్టముఁ గట్టి రణరంగముఁ జొచ్చి భీమునకొకగద నర్పించెను. పదునాలుగు దివసములహోరాత్రములు భీమమాగధులు పరస్పర జయాభికాంక్షచే వివిధవిచిత్రగతులగదా యుద్ధముసలిపి స్వస్వబల తారతమ్యమును లోకమునకుఁ బ్రత్యక్షముగాఁ బ్రదర్శించిరి. మాగధవధకై కృష్ణుఁడు తలవాసంగెను. భీముఁడు జరాసంధుని రెండుచీలికలఁ జేసి అంతమొందించెను. మాగధపుత్రుఁడగు సహదేవుఁడు సుజ్ఞాని; కృష్ణునకు మ్రొక్కెను. బృహద్రథమును, సహోదరిని సహదేవుఁడు భీమున కర్పించెను; రథమునుభీముఁడు వాసుదేవునకర్పించి కన్యలను తమ్ముఁడగు సహదేవుని కొఱకు గ్రహించెను ఉభనామక కన్యల నిచ్చి మద్రరాజ నకులునకు వివాహముచేసెను. కారాగృహ బద్ధులయిన రాజులనందఱిని మాగధాత్మజుఁడు విముక్తులఁగావించెను. రాజులందఱు ప్రదక్షిణముని కృష్ణునకుఁ బ్రణమిల్లిరి.

వ్యాసుఁడు విచ్చేసి 'సంపూర్ణఫలమునకుఁ దగినవాఁడు భీముఁడొక్కఁడే. భీమేతరులకు స్వస్వయోగ్యతకుఁ దగినఫలము సిద్ధించును. పాపులకీ యాగఫలము సిద్ధించదని శాస్త్రనిర్ణయము. ఫలానుభవములోఁ బార్థునకును ధర్మజునకును గొంత తారతమ్యము కలద'ని చెప్పి దిగ్విజయార్థము భీమార్జునులను బంపెను. కీచక పౌండ్రక కర్ణ శిశుపాలురనోడించి కరము గ్రహించి పాండవసభలు

కేగి సింహవ్యాఘ్రరూపములఁ దాల్చివచ్చిన శేషగరుడులను సయి తము పరాజితులంగావించి భీముఁడు బాణాసురుని పట్టణముజేరెను. కారణరూపముననున్న రుద్రుఁడు భీముని బలపరాక్రమములకు స చ్చెలువొందెను. రుద్రవాక్యమును సన్మానించి రుక్మి సహదేవుని తో మిత్రభావమునఁ జరించెను. ఘటోత్కచుఁడు సహదేవునకుఁ బ్రత్యక్షమయి విభీషణునివద్దకేగి కప్పమునుదెచ్చి యర్పించెను. గ ప్పము గట్టుటకు శ్రీరాముఁడు తొల్లివిభీషణున కానతిచ్చెనని పురా ణమందున్నది. పార్థభగదత్తులకు ఘోరసమరము ప్రాప్తించెను. భగదత్తుఁడు శాంతుఁడయి సమరకారణము నెఱిఁగి సఖ్యముఁజేసి కొనెను. వాసుకియు, విష్ణువచనమున బలియు, ననేకరత్నములను విజయున కొసఁగిరి. అగ్రజునితో సరిసమానముగా భీమపార్థులు దీక్షాపథముననుండిరి. బ్రహ్మణీ పదమునకుఁదగిన ద్రౌపది యజ్ఞ పత్నియయ్యె. యజ్ఞశాలలన్నియు సువర్ణముచే రత్నములచే నలం కరింపఁబడెను. సర్వజగదేక సంగమస్థానంబయి వాసికెక్కిన యా గశాలయందుఁ దత్త్వనిర్ణయాత్మక వాదము లనేకములు సలుపఁబ డెను. శ్రీహరి సర్వోత్తముఁడనియు బ్రహ్మరుద్రేంద్రాదులకును బ్రకృతికిని పరుండనియు వ్యాసుఁడు ముఖ్యముగ నుపదేశించెను.

ధర్మజుఁడు, బ్రహ్మరుద్రేంద్రాదులు విచ్చేసిరి. ఈవు సర్వ శాస్త్రవిదుఁడవు. కులవృద్ధుఁడవు; అగ్రపూజార్హునిఁ బేర్కొనుమ 'ని యడిగెను. 'విష్ణుఁడొక్కఁడేకాఁడు, విప్రకులముననవతరించినవ్యాసపర శురాములను గూర్చి పలికితినేని నరపాలకులు మాఱుబలుకరు. ఈ సమయమున గృష్ణునిఁ బేర్కొననగునని తలఁచి 'కృష్ణుఁడు. సంశయ ములేదని భీష్ముఁడునుడివెను. చేదిపుఁడు కుపితుఁడయ్యె; సుయోధ నాదులు వైమనస్యమునొందిరి. దుర్జనప్రేరితుఁడయి చేదిపుఁడొడ లెఱుఁగకపదరుచు వాసుదేవునితోఁ గయ్యమునకు సిద్ధమాయెను. శ్రీకృష్ణుఁడు చక్రముచే శిశుపాలుని దునుమాడెను. దుర్యోధనుఁ డనుజులతోఁగూడి మయనిర్మిత సభాస్థలికి విచ్చేసెను; సభాస్థలం

బంతయు నింద్రనీల మాణిక్యకాంతుల నీనుచుండె. భిత్తికలనుగాని ద్వారములనుగాని గుర్తింపఁజాలకుండెను. స్ఫటికనిర్మిత భిత్త్యంతస్థిత పదార్థ సంస్ఫురణమువలన దుర్యోధనాదు లొకదిశ కేగి మోసపోయిరి; స్థలాంతరమున కేగి పద్మరాగ మాణిక్యనిర్మిత పద్మములఁజూచి, అచ్చోట నుదకములుండెనని వస్త్రములనెత్తి కట్టిరి. జల మయస్థలముల్లను గుర్తింపఁజాలక, జలసంసిక్త గాత్రులయిరి. భావి కార్యసిద్ధికై భీముఁడు ద్రౌపదితోఁగలసి ధార్తరాష్ట్రులఁజూచి నవ్వెను. కృష్ణుఁడు, కృష్ణభార్యల్లును మందహాసము జేయుచు నూఱకుండిరి. శుభ్రవస్త్ర గంధమాల్యాదుల నొసఁగి ధర్మజుఁడు దుర్యోధనాధులను దోడ్కొనివచ్చెను. సుయోధనుఁడు సభాస్థలినుండి రోషమున వెడలిపోయి, మార్గమధ్యమున 'అవమానముకంటె మరణముమేలు: కృష్ణున కగ్రపూజ లేల? పాండవుల యదృష్టమేల? అట్టిమహదైశ్వర్యము లేని వానిజన్మము గాల్పనా? 'యని ఏడ్చెను. మనమున సంతసించి శకుని 'పాండవులు బలాధికులు; కృష్ణపక్షాశ్రితులు. నీవబలుఁడవని భీష్ముఁడెఱిఁగి నిన్నవమానించెను. ఏమిచేయఁగలవ'ని చెప్పెను. ఏయుపాయమున నయినఁ బాండవులమహదైశ్వర్యమును దెచ్చి నాకర్పించకుంటివేని ప్రాణములఁ గోల్పోయెద' నని పిలపించుచు దుర్యోధనుఁడు శకుని పాదములఁ బట్టుకొనెను. అక్షక్రీడయందుఁ బాండవులనోడించి వారియైశ్వర్యమును గట్టిపెట్టెదనని శకుని ధైర్యము జెప్పెను.

సుయోధనుఁడు తండ్రిమ్రోల విలపించి కొన్ని యుపాయములఁజెప్పెను. ధృతరాష్ట్రుఁడు 'వైరము నాశమునకుఁ గారణము. పాండవులు నిజబాహువీర్యార్జితశ్రీల ననుభవించుచున్నారు. నీవును సమస్తదిగ్విజయము జేసి, రాజసూయాది మహాక్రతువులఁ జేయుము. కృష్ణుఁడు పాండవపక్షమున నున్నాడు. దూరమాలోచించి బ్రతిక'ని బోధించెను. సుయోధనుఁడు 'అక్షక్రీడలయందుఁ బాండవుల మహదైశ్వర్యము నపహరించుటకు సెలవొసంగకుంటివేని ప్రాణము

అఁద్యజించెద. ద్యూతమార్గము నందధర్మ మేమియుఁ గానఁబడదు. విప్రుఁడు వేదోపజీవి; క్షత్రియుఁడు శస్త్రోపజీవి. శత్రుచ్ఛేదమును గూర్చి ప్రయోగింపఁబడెడు సాధనము శస్త్రమనఁబడును. శస్త్ర శబ్దమునకిదియే ముఖ్యార్థము. పాండవులను పరాభూతులఁగా చూచి విడిచెద. అదియే నాతలఁపు. ఈపుణ్యముఁ గట్టుకొనుమ' ని పలికెను. కల్యావేళమున ధృతరాష్ట్రుఁడొప్పుకొనెను. 'ఈదుష్టబుద్ధి కులనాశమునకుఁ గారణమగును. అపకీర్తి పాలయ్యెదవ' ని విదురుఁడగ్రజునకు బుద్ధి దెలిపెను. 'కలహమునకుఁ బనిలేదు. క్రీడార్థమన్నదమ్ములు జూదమాడెదరు; చూచిసంతోషించెద. ఏకలహమునయిన నేనువారించెద' నని ధృతరాష్ట్రుఁడు నుడివెను.

అంతట విదురుఁడేతెంచి 'ద్యూత మనేకదోషములకు జన్మస్థానము. పితృవాక్యోల్లంఘనము చేయఁగారాదు. అక్షక్రీడార్థము నాగపురమునకు విచ్చేయుట నాకుసమ్మతముకాద' ని ధర్మరాజుతోఁ బలికెను. ప్రతిజ్ఞాభంగము చేయనొల్లనని పలికి పరివారసమేతంబుగా ధర్మజుఁడు నాగపురము ప్రవేశించెను. కుంతీ కృష్ణా భీమార్జున నకులసహదేవులఁ దక్కనన్యుల నందఱినిఁ గలిపురుషుఁ డావహించెను. అక్షవిద్య మూర్తీభవించి శకునిరూపమునఁ బుట్టెను. పణముగానుంచఁబడిన విత్తమునంతయుఁ బ్రప్రథమముననే ధర్మజుఁడోడెను; తమ్ములనొక్కొక్కనినోడి, పిదప ద్రౌపదినోడి తుదకుఁ దానోడెను. 'గురుజనాధిష్ఠితంబయిన సభకు నంతఃపురస్త్రీ లేగుట ధర్మముకాద' ని సూతునితో ద్రౌపది పలికెను. రజస్వలయయి యొంటిచీరధరించి కూరుచుండిన ద్రౌపదినిఁ గొప్పుబట్టి దుశ్శాసనుఁడు సభకు నీడ్చుకొనివచ్చెను. 'అధర్మమును వారింపుటకే నరపాలకుఁడును లేడాయె! మీరందఱు ధర్మవేత్తలు! ఛలాత్మక ద్యూతమందుఁ బ్రాప్తించిన జయ మొకజయమా! ధర్మాధర్మముల నెఱిఁగియుఁ జెప్పక నూఱకుండెడు వారలార్యులుకారనియు వృద్ధులచే నలంకరింపఁబడని సభ సభకాదనియు వేదవేత్తలు పలికెదరు.

నాపతినన్నెటులఁ బణముగా నర్పింపఁగలఁడు? ఏనెటుల జయింపఁబడితిని? పతికిభార్య సహధర్మచారిణియని వేదములు పల్కుచున్నవి. పతిజితుఁడయ్యిన మాత్రమున నాకుఁ బతిసేవకు భంగమెట్టులఁ బ్రాప్తించును? ధర్మవేత్త లీధర్మాధర్మములఁ బరికించి బుద్ధిఁజెప్పవలయున'ని ద్రౌపది భీష్మాదులఁజూచి పలికెను. 'ధర్మజుని నడుగుమ'ని భీష్మాదులు కల్యావేశమునఁ జెప్పిరి. 'అధర్మ మధర్మమ'ని విదురుఁ డొప్పుకొనెను. ధర్మముకాదని చెప్పినవికర్ణునిఁ గర్ణుఁడు చీవాట్లుబెట్టెను. 'అసత్పథమునఁ బడిన భూనాయకుని యువరాజు శాసించవలయును; ద్రౌపదినిఁ బణముగానర్పించిన భుజములు శిక్షార్హములు' ని భీముఁడు పలికెను. అర్జునుఁడు 'ఉత్తములను వాక్కులచే, మధ్యముల నర్థాపహారణముచే, నధములను దండముచే వంచన జేయునగున'ని భీముని వేడుకొనెను. 'ఇక ధార్తరాష్ట్రిని గృహమునకేగుమ'ని కర్ణుఁడును 'తొడపైఁ గూరుచుండుమని' సుయోధనుఁడును ద్రౌపదిని నవమానించిరి. 'మదీయ గదాప్రహారములచే నీయూరువులఁ దెగఁగొట్టెద. కలలోనయిన మఱువకుమ'ని భీముఁడు శపథపూర్వకముగాఁ బలికెను. కర్ణవధకై పార్థుఁడుప్రతిజ్ఞజేసెను. 'కృష్ణునిఁ బణముగానర్పింపుఁడ'ని సుయోధనుఁ డాక్షేపించెను. భీముఁడు 'విష్ణువిద్వేషుల మారణమునకై యవతరించితిన'ని ప్రత్యుత్తరము జెప్పిలేచి నిలువఁబడెను. 'సమయముకాద'ని ధర్మజుఁడు వారించెను. పాండవులు నారచీరెలఁగట్టి సభాస్థలియందు నొకమూలను నేలపైఁ గూర్చుండిరి. పాండవుల సమక్షమున దుశ్శాసనుఁడు ద్రౌపదీ వస్త్రాపహరణముజేయ మొదలిడెను. 'నీవక్షస్థలముజీల్చి, లోకముచూచుచుండ రక్తపానముజేయుదు'నని భీముఁడు నుడివెను. పాంచాలపుత్రిక, నిజమనమున నిఖిలజగదేక శరణ్యుఁడగు వాసుదేవుని స్మరించెను. అచింత్యశక్తియుక్తుఁడగు శ్రీకృష్ణుఁ డక్షయములగు వలువలనొసంగిద్రౌపదిని రక్షించెను. దుశ్శాసనుఁడు ద్రౌపదినిఁబట్టి అంతఃపురమున కీడ్వసా